నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com

టీచర్లపై పెత్తనం కోసమే కాంప్లెక్స్ స్కూళ్ల ఎంపిక

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఉపాధ్యాయులపై పెత్తనం చేయడానికే సస్పెండ్ అయిన గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కాంప్లెక్స్ స్కూళ్లను ఎంపికచేసుకున్నారని, వీరికి అధికారులు పూర్తిగా సహకరించినట్లు ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫారుఖ్ హుస్సేన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వంలో వీరి అక్రమాలు బయటపడ్డాయయని పేర్కొన్నారు.ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా చేద్దామన్నా ఇలాంటి వారితో చెడ్డపేరు వస్తుందన్నారు. సస్పెండ్ అయిన జీహెచ్ఎంలకు పాతపాఠశాలలు కాకుండా,వేరే పాఠశాలలు కేటాయించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కార్యకర్తలకు అండగా ఉంటా :ఎమ్మెల్యే



మిడ్జిల్ : కాంగ్రెస్‌ని కష్టాల్లో ఉన్నప్పుడు మలోపేతం చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని కొత్తూరు గ్రామం చెందిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాములు గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యానికి గురై ఇంట్లో ఉండడంతో ఎమ్మెల్యే అనిల్ రెడ్డి రాములు పరామర్శించారు. ధైర్య పడవద్దు అండగా ఉంటానని ఆమించారు. ఆయన వెంబడి కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, మండల నాయకులు, వెంకటయ్య,సాయిలు,సత్యంగుప్త,కృష్ణారెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

విధులకు ఆటంకాలు కల్పిస్తే చర్యలు తప్ప

• ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు

నవ తెలంగాణ -మిడ్జిల్

పోలీసులు విధుల్ల ఉన్నప్పుడు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు అన్నారు. మంగళవారం మండలంలోని మున్ననూర్ టోల్ ప్లాజా దేగర వెహికల్ చెక్ చేస్తు డ్యూటీలో ఉన్నా మిడ్జిల్ పోలీస్ స్టాఫ్ డ్యూటీకి ఆటంకం కలిగించి తాగిన మైకంలో దాడి చేసిన మండలంలోని బైరంపల్లి గ్రామానికి చెందిన పోల్ శేఖర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బొడ్రాయి ప్రతిష్ఠలో 'యువనేత అభిమన్యురెడ్డి '



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండల్ ముదిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని నందిగామ గ్రామంలో పోచమ్మ పోతురాజు, నాగులు, బొడ్రాయి దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి హజరైయ్యారు. అలాగే రేణుకదేవి గారి జ్ఞాపకర్థంతో పోచమ్మ అమ్మవారి దేవాలయన్ని సొంత ఖర్చులతో యువనేత అభిమన్యు రెడ్డి నిర్మించారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను శాలువలతో, పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్లు, మాజీఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామ యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌లో సివిల్స్ పౌండేషన్ ఫ్రీ కోచింగ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా అటానమస్ డిగ్రీ కళాశాల, తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ సంయుక్తంగా సివిల్ సర్వీసెస్ ఫ్రీ ఫౌండేషన్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం మొదటి బ్యాచ్‌కి హాజరైన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ సంవత్స రానికి రెండుసార్లు 150 గంటల చొప్పున ప్రతి బ్యాచ్ లో స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా 150 మంది విద్యార్థులను రిజర్వేషన్స్ ప్రకారంగా ఎంపికైన వారికి మాత్రమే సివిల్ సర్వీసెస్ కై ఉచిత శిక్షణ ఎన్టీఆర్ కళాశాలలో ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. సివిల్స్ సర్వీసెస్ కై ఉచిత శిక్షణ అందిస్తున్న రాష్ట్రంలోనే ఏకైక మహిళా డిగ్రీ కళాశాల కావడం గర్వించదగ్గ విషయమన్నారు.సివిల్స్ పరీక్ష విధానాన్ని అర్థం చేసుకొని ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం సాధించడం సులభమన్నారు. ఒకప్పుడు వివిధ అంశాలను తెలుసుకునేందుకు గ్రంథాల యాల్లో పుస్తకాలను వెతకాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం అంతర్జాలంలో కూర్చున్న చోటనే ప్రపంచ విషయాలను తెలుసుకునే వీలుందన్నారు. మంగళవారం నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ కు 385 మంది విద్యార్థులు రాశారు. వీరిలో 150 మందిని ఎంపిక చేస్తారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్.పద్మ అనురాధ,అమీనా ముంతాజ్ జహాన్ ,డాక్టర్. శ్రీదేవి ,వాసంతి పాల్గొన్నారు.

మెడికల్ యూనియని ఆరోపణలు, అక్రమ కేసులు ఖండించండి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఆస్పత్రి కార్మికుల హక్కుల సాధన, సంక్షేమానికై, శ్రమ దోపిడిపై, న్యాయ మైన జీతభత్యాల కై రాజీలేని పోరాటం చేస్తున్న తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) ని చూసి ఓర్వలేక జీర్ణించుకోలేని కొంతమంది చీడపురుగులు కుట్రలో భాగంగానే కార్మికులపై యూనియన్ నాయ కులపై అక్రమ కేసులు అసత్య ఆరోపణలతో దెబ్బ తీయాలనే దుర్బుద్ధి తోనే కుట్రలు పన్నుతున్నారని కార్మిక సంఘం నాయకులు ఆరోపించారు. మంగళవారం జిల్లా జనరల్ ఆస్పత్రి ముందు నిరసన తెలిపారు. ఈసందర్భంగా కార్మిక నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల పేద కార్మికులు కాంట్రాక్ట్ కార్మికు లుగా పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. ఇలాంటి వారి పక్షాన వంద సంవత్సరాలకు పైబడిన పోరాటాలు త్యాగాల చరిత్ర గలిగిన ఏఐటీ యూసీ నిత్యం కార్మికుల అభ్యున్నతికై పోరు సాగిస్తుందని అన్నారు.ఆస్పత్రిలో జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించకుండా, పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపులో భారీ అవకతవకలకు పాల్పడ్డుతున్నరని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ ఆస్పత్రి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి జే.నరసింహ, మెడికల్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్, ఆస్పత్రి ఏఐటీయూసీ నాయకులు కార్మికులు చెన్నయ్య ,రంగన్న ,బాలకోటి ,మన్యం జగ్గా నాయక్ ,వెంకటేష్ నాయక్ ,గంగాధర్ ,శంకర్,శివ ,బాలకృష్ణ, యాదయ్య, రాఘవేందర్, అంజి, నైసన్ సత్యమ్మ ,వసంత, నాగమ్మ ,అంజమ్మ ,తిరుపతమ్మ, వరలక్ష్మి ,నాగమణి, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ విద్యార్థులకు కుళ్ళిన గుడ్లు సరఫరా

నవతెలంగాణ- నవాబ్ పేట..



మండల పరిధిలోని గురుకుంట గ్రామ అంగన్వాడీ కేంద్రంలో కుళ్ళ పోయి ఉన్న గుడ్లను ఉడకబెట్టి ఏమి తెలియని పసిపాపలకు ఇస్తున్నారని ఆ గ్రామ యువకుడు చూసి కుళ్ళిపోయిన గుడ్డు ఫోటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన సంఘటన చర్చనీయాంశం అయింది. ఈ విదంగా కావడానికి కాంట్రాక్టర్లు కక్కుర్తిపడి చిన్న సైజ్ గుడ్లు సరఫరా చేస్తున్నారని సమాచారం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలకు నాణ్యమైన పోష్టికాహారం అందాలనే ఉద్దేశంతో ఉచితంగా పంపిణీ చేస్తే ఈ జాప్యం జరుగుతోందని పలువురు పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.తమ పిల్లలు అనారోగ్యంతో గురవుతే బాధ్యులు ఎవరు అని అంటున్నారు.ఇలాంటి సంఘటన జరగకుండా పై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పై సమగ్ర విచారణకు కలెక్టర్ ఆదేశం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో డబుల్‌బెడ్ రూంఇండ్ల కేటాయింపు లో అక్రమాలు,అవకతవకలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదుల పై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమగ్రతుది విచారణకు15 మంది అధికారులను మంగళవారం నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 23.10.2024 నుండి ఇంటింటికి తిరిగి సమగ్ర తుది విచారణ చేయాలని తెలిపారు..మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధి లో దివిటి పల్లి లో 1024, వీరన్న పేటలో 660, క్రిస్టియన్ పల్లి లో 310 మొత్తం 1994 ఇండ్లు నిర్మాణం చేసి లబ్ధి దారులకు కేటాయింపు జరిగినట్లు ఆమె వెల్లడించింది. డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు పై అనేకమైన ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ కు వచ్చాయి.ఇందులో అనర్హులకు, స్థానికేతరులకు,ఒకరికి కేటాయింపు చేసిన ఇంటి లో వేరే వారు అక్రమంగా నివాసం ఉండడం ,ప్రభుత్వ,ప్రైవేట్, రిటైర్డ్ ఉద్యోగులకు కేటాయింపు చేశారన్న ఆరోపణలు, అర్హులైన నిరుపేదలకు కేటాయింపు జరగకుండా అనర్హులకు కేటాయింపు చేశారని నిరుపేదలు అనేకమంది తమ దృష్టికి తీసుకు వచ్చినట్లు ఆమె తెలిపింది.ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ద్వారా ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 4,10,12 ల జారీ చేసిన మార్గదర్శకాలు,నిబంధనలు పాటించకుండా కేటాయింపు చేశారని ప్రధాన ఆరోపణ.ఈ ఆరోపణలు,ఫిర్యాదుల పై గతం లో నిర్వహించిన ప్రాథమిక విచారణ లో అనర్హులకు కేటాయింపు జరిగినట్లు ఆధారాలు ఉన్నట్లు ఆమె వెల్లడించారు. జిల్లా కలెక్టర్ నియమించిన 15 మంది అధికారులు ఇంటింటికీ తిరిగి సమగ్ర విచారణ నిర్వహించి జిల్లా కలెక్టర్ కు తుది నివేదిక సమర్పిస్తారని తెలిపారు..

డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



డబల్ బెడ్ రూమ్ కాలనీవాసుల సమస్యలు పరిష్కరించాలని డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి, కడియాల మోహన్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో దివిటిపల్లి కాలనీలో మంచినీటి సమస్యల కొరకు ఇతర సమస్యలు పరిష్కరించాలని డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ మహబూబ్‌నగర్ ఎంపీడీవోను మీ కాలనీకి పంపించి సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తా నని హమిని ఇచ్చారు. అందులో భాగంగానే మంగళవారం మన కాలనీకి ఎంపీడీఓ, స్పెషల్ ఆఫీసర్ మండల వచ్చారు. డబల్ బెడ్ రూమ్ కాలనిలో తిరుగుతూ అనేక సమస్యలు గుర్తించారు. వీటన్నిటికీ కారణం కాలనీలో ఉన్న ప్రజలే కారణమని ఆమె అన్నారు. ముఖ్యంగా ఇండ్లు అలాట్మెంట్ అయిన వారు ఇండ్లలో ఉండకపోవడం ఆ ఇండ్లకు ఉన్న నల్లాల మూతలు పోవడంతో నీరు మొత్తం వృధాగా అవుతుందని దీనవల్ల ఎత్తుప్రాంతాలకు నీళ్ల వేళ్లడం లేదన్నారు. అందుకే ఇండ్లలో లేని వారిని గుర్తించి తక్షణమే తమకు రిపోర్టు చేయాలని ఆశా వర్కర్లకు, అంగన్వాడీ టీచర్లకు, గ్రామపంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. కావున ఇంట్లో అల్లట్మెంట్ అయిన వాళ్ళు ప్రతి ఒక్కరు ఎవరైనా సరే కాలానికి వచ్చి తమ ఇళ్లను శుభ్రం చేసుకుని ఇండ్లలో ఉన్న నల్లకు సంబంధించిన పైపులను ముంచాలని వాటర్ పైపులు పైన ట్యాంక్ కనెక్షన్ ఇవ్వడంతో ట్యాంకులు ఓవర్ ఫుల్ అయి నీళ్ల మొత్తం వృధాగా వెళుతున్నయన్నారు. తక్షణమే ఇలాంటి ఉన్న ఇండ్లను ఎంక్వయిరీ చేసి లిస్ట్ అవుట్ చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆమె ఆదేశించారు. కొత్తగా వేసిన బోరుకు రైతుల పొలాల దగ్గర ఉన్న త్రీ ఫేస్ కరెంటును తంబాల ద్వారా తీసుకొని వారం రోజుల్లో బోరు మోటార్స్ ప్రారంభిస్తామని తెలిపారు. దీంతో నేటి సమస్య పరిష్కారం అవుతాదన్నారు. కార్యక్రమంలో దీవీటీ పల్లి డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి వేదిక నాయకులు శివప్రసాద్‌రెడ్డి,శశికుమార్, భానుప్రసాద్, హాజీభాయ్, ఆనంద్,తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కొమరం భీంకు నివాళి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

అడవి బిడ్డల హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన, తెలంగాణ సాయుధపోరాట యోధుడు కొమరంభీం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కొమరం భీం జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ హౌస్ ప్రారంభం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కవాతు మైదానంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా ఎస్పీడీ జానకి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...పోలీసు శాఖ నిర్వహణ, సిబ్బంది విధులు, ఉపయోగించే ఆయుధాలు, వాహనాలు, ఇతర సాంకేతిక పరికరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలను ప్రజలకు గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసు శాఖపై తమ ఆసక్తిని వ్యక్తం చేశారు.ఇలాంటి ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ప్రజలు, ముఖ్యంగా యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, పోలీసు శాఖపై అవగాహనను పెంచేందుకు దోహదపడతా యని ఎస్పీడీ. జానకి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటామని తెలిపారు.

విషయ పరిజ్ఞానం పెంచే బొటానికల్ గార్డెన్

• బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు



నవ తెలంగాణ- జడ్చర్ల

విషయ పరిజ్ఞానం పెంచే బొటానికల్ గార్డెన్ ఉండటం చాలా సంతోషంగా ఉందని వైష్ణవి జూనియర్ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. సుకన్య అన్నారు. స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ ని అనుబంధం గా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా,విద్యాకేంద్రంను స్థానిక వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు 60 మంది సందర్శించారు. గార్డెన్ లోని వివిధ భాగాలను గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య చూపించి వివరించారు. ఔషధ మొక్కల ప్రాముఖ్యత ను, అంతరించిపోతున్న మొక్కల ఔచిత్యాన్ని, అలంకరణ మొక్కలైన లిప్స్టిక్ ట్రీ మొదలైన వాటిని చూపించి వివరించారు. విద్యార్థిని లు అక్కడికక్కడే సహజ సిద్ధమైన లిప్స్టిక్ ను వాడి ఆనందపడ్డారు. బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ లో ఉన్న పాములను, అక్కడ భద్రపరచిన అతిపెద్ద పాము కుబుసాన్ని గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర హెర్బేరియంను సందర్శించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. జడ్చర్లలోనే ఇంత అద్భుతంగా ఉన్న గార్డెన్ విషయ పరిజ్ఞానం పెంచే గార్డెన్ ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సుకన్య మాట్లాడుతూ ఈ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ తో పాటు అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన హెర్బేరియం, రీసెర్చ్ లాబ్ ఉండటం ఈ కళాశాల ప్రత్యేకతని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే బయాలజీ సబ్జెక్ట్ లో అత్యున్నత స్థాయికి వెళ్ళవచ్చున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.నర్మద,వైష్ణవి కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు ఇందిర తదితరులు పాల్గొన్నారు.



బాలాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గా హరలింగం ముదిరాజ్

నవతెలంగాణ- నవాబ్ పేట



మండల కేంద్రంలోని బాలాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గా పోమాల హర లింగం ముదిరాజ్,వైస్ చైర్మన్ గా తులశి రాం నాయక్‌తో పాటు 18తో పాలకవర్గం ఎంపిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో తాను కొనసాగిన టిఆర్ఎస్ పార్టీకి మధ్యంతరంగా రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి అనాటి నుండి ఈనాటి వరకు కూడా పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, డిసిసి మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి లకు చేదోడు వాదోడుగా ఉంటూ గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవిశ్రాంతంగా కృషి చేశారు.ఆయన పార్టీకి చేసిన సేవలను,తన గెలుపుకు చేసిన కృషిని పరిగణలోకి తీసుకున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆయనను చైర్మన్ గా నియమించి ఆయన కోరికను నెరవేర్చుకున్న సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి దుశ్యంత్ రెడ్డికి రుణపడి ఉంటానని ,తనకు సహకరించిన మండల అధ్యక్షుడు రాంచంద్రయ్యకు కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

మల్లన్న గుట్టపై గైరాన్ భూమిపై ఇరువర్గాల కన్ను





నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని కొల్లూరు గ్రామ సమీపంలో గల మల్లన్న గుట్టపై గల గైర్హాన్ భూమి వివాదం ఇటీవల అధికారులు వచ్చి సర్వే చేసి వెళ్లడంతో మరోసారి తెరపైకి వచ్చింది. అధికారులు వచ్చి మల్లన్న గుట్ట పైగల రెండు ఎకరాల గైర్హాన్ భూమిని పరిశీలించి వెళ్లడాన్ని గమనించిన గ్రామస్తులు మంగళవారం మూకుమ్మడిగా సమావేశమై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన జంగం నందీశ్వర స్వామి గుట్టపై గల మల్లికార్జున స్వామి ఆలయానికి తానే పూజారినని ఆలయం అభివృద్ధి కోసం శ్రీ చిన్మయ్య స్వామి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడుతామని అందువల్ల ట్రస్ట్ పేరున మల్లన్న గుట్టపై గల గైర్హాన్ భూమిని పట్టా చేయాలని గతంలో జిల్లా కలెక్టర్ కు అర్జీ పెట్టుకున్నారు.ఆ విషయం తెలిసి అప్పట్లో ఆ గుట్టపై గల వెలసిన మల్లికార్జున స్వామి దేవాలయం పూజారి జంగం ప్రదీప్ కుమార్ గైర్హాన్ భూమి గ్రామస్తులందరిదని, దానిని ట్రస్ట్ కు కేటాయించ కూడదని జిల్లా కలెక్టర్ కు, రాష్ట్రంలోని ఉన్నతాధికారులకు, ప్రజాప్రతి నిధులకు అప్పట్లో వినతి పత్రాలు సమర్పించారు. ట్రస్ట్ కు భూమి కేటాయింపులో అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అప్పట్లో ఆ వ్యవహారాన్ని అంతటితోనే నిలిపివేశారు. వివాదం సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఇటీవల అధికారులు వచ్చి మల్లన్న గుట్టపై సర్వే నిర్వహించడంతో గ్రామస్తులు మరోసారి ఆందో ళనకు గురయ్యారు. మల్లన్న గుట్టపై గల గైర్హాన్ భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ ట్రస్ట్ కు అప్పగిం చకూడదని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఏకగ్రీ వంగా తీర్మానం చేశారు. తీర్మానం కాపీని బుధ వారం జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని గ్రామస్తులు తెలిపారు. ఈ వ్యవహారంలో గ్రామస్తులందరూ ఏకతాటిపైకి రాగా ట్రస్ట్ పేర గైర్హాన్ భూమి రిజిస్ట్రేషన్ అర్జీ పెట్టుకున్న జంగం నందీశ్వర స్వామి ఏకాకిగా మిగిలారు.

మల్లన్న గుట్టను పరిశీలించాను

మల్లన్న గుట్టను పరిశీలించినట్లు మీడియాకు వెల్లడించారు. తర్వలో పరిష్కరిస్తా,
నవీన్ కుమార్ ,ఆర్డీఓ

ఎట్టి పరిస్థితుల్లోనూ ట్రస్ట్ కు అప్పగించ కూడదు



మల్లన్న గుట్టపై గల గైర్హాన్ భూమిని ఎట్టి పరిస్థితుల్లోనూ ట్రస్ట్ కు అప్పగించ కూడదు.
గ్రామస్తులు

ఎవరు కూడా సర్వే చేయలేదు

మల్లన్న గుట్టపై గల గైర్హాన్ భూమిని ఎవరు కూడా సర్వే చేయలేదని,ఏ అధికారి అక్కడికి వచ్చి వెళ్లినట్లు తమ దృష్టికి రాలేదని తెలిపారు
ఆర్ఐ కిరణ్ కుమార్

ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని కాలనీవాసులు ఎలక్ట్రికల్ డిఈకి వినతి



నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మూడో వార్డు కాలనీలో గౌరీ శంకర్ కాలనీ, కిష్టారెడ్డి కాలనీ వాసులు శ్రీ అభయ ఆంజ నేయస్‌గుడిలో గల కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ మార్చా లని ఆలయ కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు బొక్క రాఘవేందర్ కిష్టారం గోపాల్ రెడ్డి లు కలిసి ఎలక్ట్రికల్ డివిజనల్ ఆఫీసర్ చంద్రమౌళి కి వినతిపత్రం అంది ంచారు. ఆలయంలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చినట్లయితే గుడిలో అదనపు గదులు నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందన్నారు.సరస్వతి నగర్ కమాన్ దగ్గర గల ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాద కరంగా ఉందని బొక్క రాఘవేందర్ డిఈకి వివరించారు. బొక్క రాఘవేందర్ తన సొంత ఖర్చుతో ట్రాన్స్‌ఫార్మర్‌ను చుట్టూ కంచ ఏర్పాటు చేస్తానని చెప్పారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com

పోలీసు అమర వీరులకు ఘన నివాళులు



నవతెలంగాణ-వనపర్తి

పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి పట్టణంలోని శిరిడి సాయి కాంప్లెక్స్‌లో ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో మంగళవారం పోలీసు అమరవీరులకు ఘన నివాళులర్పించారు. మన్యం షాపులో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా గాయకుడు రాజారాం ప్రకాష్ హాజరై మాట్లాడుతూ టైలర్ మన్యం సొంత ఖర్చులతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాటన్ బ్యాగులను ప్రజలకు పంపిణీ చేయడంతో పాటు రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సి.కుర్మయ్య, శాంతన్న, ఏసు ప్రభు, ఎండీ .బాల్మియా, సూరిబాబు సుంకరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల గ్రామ రైతు కమిటీ ఎన్నిక



వెంకట్ రెడ్డి, కృష్ణయ్య యాదవ్

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల గ్రామ రైతు కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పోతుల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ముంత కృష్ణయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా కత్తి నరసింహ, సీహెచ్ వెంకటయ్య, కార్యదర్శిగా పెబ్బేటి మహేష్, కోశాధికారిగా ఆవుల నారాయణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామంలోని రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తామన్నారు. రైతుల నుంచి వచ్చే ఆదాయ వనరులను రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేస్తామన్నారు. రైతులు రైతు కమిటీకి సహకరించాలని వారు కోరారు.

కార్మికులకు వేతనాలు చెల్లించండి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు



మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి

మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న డైలీ వైస్ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు కమిషనర్‌ను కోరారు. వనపర్తి మున్సిపల్ డైలీ వైస్ కార్మికులు తొమ్మిది నెలలుగా వేతనాలు రాలేదని ఈనెల 21 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సమ్మెలో పాల్గొని సమ్మె చేస్తున్న కార్మికులతో మున్సిపల్ కమిషనర్ దగ్గర చర్చలు నిర్వహించి రెండు నెలల వేతనాలు అకౌంట్లో వేయించడం జరిగింది అని తెలిపారు. ఈ నెల చివరి వరకు అన్ని వేతనాలు వేస్తామని మున్సిపల్ కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. దాంతో కార్మికులు సమ్మె విరమించారు. బుధవారం నుంచి కార్మికులు వీధుల్లోకి చేరుతున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల గత తొమ్మిది నెలలుగా వేతనాలు రాలేదు. కాబట్టి కార్మికులు తప్పనిసరి స్థితిలో సమ్మె చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నెల నెల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా తీసుకొని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోయ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) పట్టణ గౌరవ అధ్యక్షుడు గడ్డం కుర్మయ్య, పట్టణ అధ్యక్షులు లాల్, పట్టణ కార్యదర్శి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి, పట్టణ నాయకులు కుమార్, బాలకృష్ణ, డైలీ వైస్ వర్కర్స్ నాయకులు గిరి, నరసింహ, శివ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



సమావేశంలో మాట్లాడుతున్న బొబ్బిలి నిక్సన్

నవతెలంగాణ- మదనపురం

గత కొన్ని సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన పారిశుధ్య కార్మికులు పోరుబాట పట్టారని, హైదరాబాదులో సీడీఎంఏ కార్యాలయము వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మున్సిపల్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనము నెలకు 26,000 ఇవ్వాలని ,ఉద్యోగ భద్రత కల్పించి పీఎఫ్, ఈఎస్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. కొత్త ప్రభుత్వంపై మున్సిపల్ కార్మికులు కోటి ఆశలు పెట్టుకున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కృపయ్య, కురుమన్న, కొండన్న, పెద్దరాజు, శేఖర్, ఎర్రన్న సుశీలమ్మ, సుగుణమ్మ, శిరీష, దివ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నీటి క్లోరినేషన్‌పై అవగాహన

నవతెలంగాణ-ఆత్మకూరు



అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న నీటి సరఫరా కార్మికులకు నీటి క్లోరినేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికా రులు మాట్లాడుతూ కనీసం నెలకు ఒకసారి నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ రుక్మేందర్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి సుజాత, మండల పంచాయతీ అధికారి శ్రీరామ్‌రెడ్డి, వివిధ గ్రామాల నీటి సరఫరా కార్మికులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎఫ్ సదస్సును జయప్రదం చేయండి

- ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మహేష్ మాదిగ

నవతెలంగాణ-వనపర్తి

కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ హాల్లో ఈనెల 24వ తేదీన నిర్వహించే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్ మాదిగ కోరారు. మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా స్థానిక పీజీ సెంటర్, మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన మాదిగ విద్యార్థుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట కట్టుబడి తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య ఉద్యోగ రంగాలలో వర్గీకరణపైన సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా మాదిగలని మోసం చేస్తుందన్నారు. కావున తక్షణమే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు మాదిగ ఉద్యోగులు, మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరశురాము మాదిగ, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ గోపాల్పేట మండల కన్వీనర్ పవన్ కళ్యాణ్ మాదిగ, శరత్ మాదిగ, మ్మార్పీఎస్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేయడం అదృష్టం

- యువత ముందుంటే ఏదైనా సాధ్యం
- బుద్ధారం గ్రామరత్న అవార్డుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి



జర్నలిస్టు చంద్రయ్యకు అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి

జన్మనిచ్చిన గ్రామానికి సేవ చేసే అదృష్టం రావడం పూర్వజన్మ సుకృతమని, ప్రతి ఒక్కరూ గ్రామ సేవలో పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడితే సాధ్యం కానిది ఏదీ ఉండదని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గోపాల్ పేట మండలం బుద్ధారం గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన గ్రామ రత్నల అవార్డు ప్రధానోత్సవ కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖండాంతరాలు దాటి స్థిరపడినా జన్మనిచ్చిన ఊరును గుర్తుంచుకొని ఇలాంటి కార్యక్రమాలు చేయడం హర్షణీయ మన్నారు. పార్టీలకతీతంగా ఎంతో ఐక్యతతో చేపట్టే విశ్వవాణి గ్రామాభివృద్ధి సంస్థ నియోజకవర్గంలోనే ఆదర్శ ప్రాయంగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి హాజరైన గ్రామస్తులు

రిజర్వాయర్‌గా మారిన బుద్ధారం పెద్ద చెరువులో భూములు కోల్పోయే ప్రతి రైతుకు న్యాయం చేయాలని , వారి కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పెద్ద చెరువు రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయే ప్రతి రైతుకు నష్టపరిహారంకు సంబంధించి తగిన న్యాయం చేస్తామని, అలాగే ఏర్పాటు చేసే అలుగు ఎత్తును కూడా రైతుల అభిప్రాయం మేరకే నిర్మిస్తామని అయన హామీ ఇచ్చారు. గ్రామంలో స్మశాన వాటిక లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తాసీల్దార్‌ను గ్రామానికి పంపించి స్మశాన వాటికకు సంబంధించిన వివరాలను సేకరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇండ్లు లేక చాలా మంది నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలోని విశ్వవాణి గ్రామాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో పార్టీలకతీతంగా నిరుపేదలైన ఇల్లు లేని వారి జాబితాను తయారు చేసి ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు. గ్రామానికి సాగునీరు అందించే జాకీర్దర్ కాలువ పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే జాకీర్దర్ కాలువకు సంబంధించిన అభివృద్ధి పనులు మొదలయ్యాయని, వాటిని పూర్తి చేసి గ్రామాల్లోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. గ్రామంలో చాలా మంది వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఇందుకు సంబంధించి గ్రామంలో వైద్యుడుతో పాటు ఫిజియోథెరపిస్టును కూడా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరగా వారం రోజుల్లో గ్రామంలో డాక్టర్లు, ఫిజియోథెరపీ వైద్యులను సైతం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే వారికి సూచించారు.

యంగ్ ఇండియా ఎడ్యుకేషనల్ హబ్

టూరిజం స్పాట్‌గా బుద్ధారం గండిని అభివృద్ధి చేసేందుకు హరిత హోటల్ సైతం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ రత్న అవార్డు గ్రహీతలైన బాలస్వామి, అచ్యుత రామా రావు, చిన్న కురుమయ్య, బాబురావు, చంద్రయ్య, టి.కురుమయ్య, రామ్మూర్తి, బల్మూరు బీరమ్మ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ విశ్వవాణి గ్రామాభివృద్ధి సంస్థ సభ్యులు, కమటం ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్, తెలంగాణ రాష్ట్ర ఇండియన్ ఫెడరేషన్ ట్రేడ్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎల్ పద్మ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జితేందర్ గౌడ్, జర్నలిస్టు పానిగంటి చంద్రయ్య, ఫార్మర్ ఆర్ఐఓ తూడి హనుమంత రెడ్డి, హెచ్.రమేష్ బాబు, మండల కాంగ్రెస్ నాయకులు సత్యశీలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి రజని



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి రజని

నవతెలంగాణ- వనపర్తి

నేటి సమాజంలో ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వీ.రజిని సూచించారు. వనపర్తి పట్టణ పరిధిలోని నాగవరంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సధస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజిని పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పోక్సో చట్టం 2012 నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, ఈ చట్టం ద్వారా నేరం రుజువైతే గరిష్టంగా కఠిన కారాగార శిక్ష పది సంవత్సరాలు, జరిమానా కూడా ఉంటుందన్నారు, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి నేరం రుజువైతే ఒక లక్ష జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉండే విధంగా నల్సా టోల్ ఫ్రీ నెంబర్. 15100 ఉపయోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ అంటే ఆన్లైన్ ద్వారా (మొబైల్లో) ఏ విధమైన పనులు చేయకూడదు అని, ఒకవేళ సైబర్ క్రైమ్ జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ హలీమా బేగం, సిబ్బంది, డీఎల్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

అష్ఫాఖుల్లా ఖాన్ ఆశయాలను సాధిస్తాం

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జబ్బార్

నవతెలంగాణ - వనపర్తి

అష్ఫాఖుల్లా ఖాన్ ఆశయాలను సాధిస్తామని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.డి. జబ్బార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోనిలో స్థానిక జిల్లా కార్యాలయంలో ఆవాజ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అష్ఫాఖుల్లా ఖాన్ 124 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి నాయకులు పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ మాట్లాడుతూ 1900అక్టోబర్.22న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో షాజహాన్పూర్ పట్టణంలో మహజర్ ఉన్నిస బేగం పసిఖుల్లా ఖాన్ దంపతులకు పుట్టాడన్నారు. ఉన్నత ఉద్యోగాలకు అర్హత వున్నా దేశం కోసం జరిగే స్వాతంత్ర పోరాటంలో మహాత్మాగాంధీ చేసే చౌర చౌరీ ఉద్యమాన్ని బ్రిటిష్ వారు ఆపినందుకు ఆగ్రహించి రామ్ ప్రసాద్ బిస్మిల్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ హిందూస్థాన్ రిపబ్లిక్ అసోసియేషన్‌లో చేరారని తెలిపారు.1925 సంవత్సరంలో కాకోరి సంఘటనా ఆగష్టు 9న జరిగిందన్నారు. జైలు నుంచి అష్ఫాఖుల్లా ఖాన్..భగత్ సింగ్ కంటే 4 సంవత్సరాలు ముందే 1927 డిసెంబర్ 19 ఉరికొయ్యలకు ఉపిరివాదిలాడు.నేడు త్యాగాలు ఒకరివి..భోగాలు ఒకరికా..ఇస్లామ్ పేరుతొ మరి కొందరో.. ఉగ్రవాదులు ఉన్మాదులు చేసే తప్పులను కొందరు మతతత్వ వాదులు తమ ప్రయెజనాల కోసం. మొత్తం ముస్లిం. నేడు ముస్లిం సమాజం పై దాడులు



అగయుత్యాలు అవమానాలు హింస దౌర్జన్యం ఆహార అలవాట్లమీద దాడులు చేయడాలు లాంటివి ఈ ఉత్తర భారత దేశంలోనే ఆ మహనీయుడు కనుమూసిన. ప్రాంతంలోనే. ఘోరాలు సర్వసాధన మైయ్యయని తెలిపారు. కావున దేశం. కోసం ఆశయం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలు ముందుకు తీసుకెల్దాడేమే మనా అష్ఫాఖుల్లా ఖాన్ కు ఇచ్చే నిజ మైన నివాళి. ఈ కార్యక్రమంలో ఆవాజ్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మునిరుద్దీన్, పెద్ద కాజా,ఖలీల్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మహేష్, శివశంకర్ పాల్గొన్నారు.

జమ్ములమ్మను దర్శించిన మాజీ జెడ్పీటీసీ



నవతెలంగాణ -మదనాపురం

గద్వాల జిల్లా జమ్మిచేడు జమ్ములమ్మను మదనాపురం మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు మహానంది కృష్ణయ్య యాదవ్ మంగళవారం మండల నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గద్వాల మాజీ కౌన్సిలర్ భాస్కర్ యాదవ్, సురేందర్ యాదవ్, నరసింహులు, ఉమామహేష్, మదనాపురం మం డల మాజీ కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాష, మదనపురం బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆవుల బాలకృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గన్నేపల్లి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల ప్రొసిడింగ్‌ల అందజేత

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నెంచర్ల గ్రామంలో మంగళవారం మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ సిలిండర్ ప్రొసిడింగ్‌లను ఎమ్మెల్యే వాకిట శ్రీహరి ఆదేశానుసారం మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి లబ్ధి దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి హరి రామ్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు, విజయలక్ష్మి, ఖాజన్న, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-వీపనగండ్ల

ఉమ్మడి మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెద్దభాష అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిన్నంబాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్త కళ్యాణ్ కుమార్ పెద్దభాష మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట చిన్నంబావి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్‌యాదవ్, అయ్యవారిపల్లి గ్రామం మాజీ సర్పంచ్ తిరుపతయ్య, మాజీ ఉపసర్పంచ్ కృష్ణ, నాయకులు మల్లయ్య, జాఫర్, విభూషణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కుమార్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు

వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ



ట్రైసైకిళ్ల పంపిణీ చేస్తున్న పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్

నవతెలంగాణ -పెబ్బేరు

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ఆలిన్ సంస్థ వికలాంగుల విభాగం, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 8 మంది వికలాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ పంపిణీ చేసినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిరాహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమోదినీరెడ్డి చేతులమీదుగా వికలాంగులకు మోటర్ ఐసిడ్ బ్యాటరీ సైకిళ్లను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వికలాంగులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచులు రవీందర్ నాయుడు, సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, నరసింహనాయుడు, నాయకులు యుగంధర్ రెడ్డి, వెంకటేష్, రాంరెడ్డి, నిరంజన్, రంగన్న, చంటి, భానుకుమార్, రాములు, భగవంతు, వినయ్, వెంకటయ్యగౌడ్, మాజీ డైరెక్టర్ రాముడు, వికలాంగుల విభాగం సభ్యులు రమేష్, మధు, బీచుపల్లి, రాముడు పాల్గొన్నారు.

వేరుశనగ పంటల పరిశీలన



నవతెలంగాణ -వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలను ఏఈఓ విజయ్ కుమార్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటకు శనగ పచ్చ పురుగు, వేరు కుళ్ళు, లద్దపురుగు ఆశించిందని వాటి నివారణ కోసం వ్యవసాయాధికారులు సూచించిన పందులను పిచికారి చేసి సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులను పొందాలని రైతులకు సూచించారు.

మెడిసిన్ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ- వనపర్తి

2024 నీట్‌లో ప్రతిభ కనబర్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు జె.అఖిల్, శశికిరణ్, బి.అక్షయ్, జె.వర్షిత, డి.వికాస్, బి. కృతిలను మంగళవారం మాదిగ ఉద్యోగుల సమైక్య (ఎంఈఎఫ్), మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య, ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు, గద్వాల కృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేశపాగ కేశవులు, గంధం గట్టయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ తదితరులు విద్యార్థులను అభినందంచి మెడిసిన్ విద్య పూర్తిచేసుకుని భవిష్యత్తులో యావత్ మాదిగ జాతి గర్వపడే విధంగా పేద సమాజానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గంధం భగవంతు, జిల్లా ప్రధాన కార్యదర్శ సివిన్ కుమార్, గద్దె రాంబాబు, అశోక్ కుమార్, జి.సి.రత్నం, ఎమ్మార్పీఎస్ నాయకులు పవన్ కళ్యాణ్, గోపాల్పేట మండల కన్వీనర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com



హమాలీల హక్కులకై ఐక్యంగా పోరాడుదాం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ.ఈశ్వర్

నవతెలంగాణ-కందనూలు

హమాలీల హక్కులకై ఐక్యంగా పోరాడుదామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డీ.ఈశ్వర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఆల్ హమాలి యూనియన్ జిల్లా సమావేశం హమాలీ కార్మికులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ హమాలీల హక్కులకై ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీలు రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెన్యువల్స్ రూపంలో లక్షల రూపాయలు చెల్లిస్తున్న సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమన్నారు. హమాలీ కార్మికులకు అడ్డాలు గాని, విశ్రాంతి భవనాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారికి సంక్షేమ పథకాలలో భాగంగా ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులివ్వాలి. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరి సమస్యలు పరిష్కారం చేయకుంటే హమాలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి అశోక్, హమాలి జిల్లా నాయకులు రాధాకృష్ణ, మల్లయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, బురాన్, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

మెరిట్ ప్రకారం నియామకాలు చేపట్టాలి

- స్వేరోస్ జిల్లా కార్యదర్శి ఆర్.శివశంకర్



నవతెలంగాణ-తెలకపల్లి

రాజకీయ పైరవీలకు అతీతంగా మెరిట్ ప్రకారం నియామకాలు చేపట్టాలని స్వేరోస్ జిల్లా కార్యదర్శి ఆర్.శివశంకర్ అన్నారు. మండల పరిధిలోని రాకొండ గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న అటెండర్, స్కావెంజర్ పోస్టులకు దరఖాస్తులు కొనసాగుతుండగా నియామకాలలో ఎలాంటి రాజకీయ పైరవీలు కొనసాగరాదని, మెరిట్ ప్రకారం నియామకాలు చేపట్టాలని కోరుతూ నాగర్‌కర్నూలు జిల్లా స్వేరోస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా స్వేరోస్ ప్రధాన కార్యదర్శి రెడ్డపాకల శివశంకర్ మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా తెలకపల్లి మండల మహిళ అభ్యర్థుల నుంచి వచ్చిన దరఖాస్తులలో మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టాలని తెలిపారు. అలా కాకుండా రాజకీయ నాయకుల సిఫార్లను తీసుకుంటే సహించబోమన్నారు. నియామకం అనేది పారదర్శకంగా మెరిట్ ఉన్న వారికే కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ మబ్బు రాము, సంపత్ కుమార్, రాకేష్, తాళ్లపల్లి భాస్కర్, కృపవరం, చింటూ పాల్గొన్నారు.

కేవీఎన్.రెడ్డి ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ-వంగూరు



జల సాధన పోరాటంలో చురుకుగా పాల్గొని నిరాహార దీక్షకు పూనుకొని రైతుల కోసం ఎంతో పోరాటం చేసి 40ఏళ్ల నుండి సుదీర్ఘ పోరాటం చేస్తూ జనాలతో మమేకమై రైతుల గుండెల్లో నిలిచిన కేవీఎన్.రెడ్డికి వ్యవసాయ కమిషన్ మెంబర్‌గా ఎన్నిక కావడం పట్ల పార్టీ మండల అధ్యక్షులు పండిత్ రావు, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగా రెడ్డి, బొజ్జ కృష్ణారెడ్డి, వేమారెడ్డి, అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

ఎంపీని కలిసిన మండల నాయకులు



నవతెలంగాణ-వెల్దండ

నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కలిశారు. ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న పార్లమెంట్ సభ్యులు డా.మల్లురవిని వెల్దండ పట్టణ కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసిన మండల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శ్రీను, సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, గుద్దటి కిష్టాల్ ఉన్నారు.

రాకొండలో ఇంట్లో చోరీ.. కేసు నమోదు

నవతెలంగాణ-తెలకపల్లి



ఇంట్లో చోరీపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన కొట్టే మల్లయ్య మంగళవారం మధ్యాహ్నం ఇంటికి తాళం వేసి తన భార్య రజితతో కలిసి కూరగాయల కోసం తెలకపల్లి మండల కేంద్రానికి వెళ్లి కూరగాయలు తీసుకుని ఇంటికి వచ్చి చూసేసరికి గుర్తు తెలియని దుండగులు మల్లయ్య ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో బీరువాలో ఉన్న వస్తువులను చిందర వందర చేసి బీరువా సెల్ఫ్‌లో ఉన్న రూ.15వేల నగదు, 2 గ్రాముల బంగారు కమ్మలు అపహరించినట్లు ఎస్ఐ తెలిపారు. మొత్తం రూ.30 వేల వరకు నష్టం జరిగినట్లు తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వృక్షశాస్త్రంలో ఉదయ్ కుమార్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, యన్మన్‌బెట్ల గ్రామనికి చెందిన ఎం.వెంకటాచలం కుమారుడు ఎం.ఉదయ్‌కుమార్ వృక్ష శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నారు. ఉదయ్‌కుమార్ తన పరిశోధనను డాక్టర్ యస్.కరుప్పు స్వామి అసోసియేట్ ప్రొఫెసర్ సమక్షంలో తమిళనాడుకు చెందిన 249 రకాల వృక్ష జాతులపై పరిశోధన చేసి గత డిసెంబర్ 18, 2023న తన చివరి ప్రజెంటేషన్‌ను పూర్తి చేసి మంగళవారం తమిళనాడు రాష్ట్ర గవర్నర్ తిరు, ఆర్.ఎన్.రవి చేతుల మీదుగా డాక్టర్ పట్టా అందుకున్నారు. ఉదయ్‌కుమార్‌ను ఆయన తల్లిదండ్రులు, మిత్రులు, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

విద్యుత్ సిబ్బంది బదిలీలు..

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆ గ్రామాలలో పనిచేస్తున్న లైన్మెన్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, హెల్పర్లు, ఆర్టిజన్ సిబ్బంది బదిలీలైనట్లు వెల్దండ విద్యుత్ శాఖ ఏఈ సూర్య నాయక్ మంగళవారం తెలిపారు. వెల్దండ లైన్ మెన్‌గా పనిచేసిన విజయేందర్ ఊరుకొండ మండలానికి బదిలీ కాగా, కల్వకుర్తి లైన్ మెన్‌గా పనిచేసిన లక్ష్మణ్ వెల్దండ లైన్ మెన్‌గా బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా తిమ్మినోనిపల్లి గ్రామ లైన్ మెన్ యాదయ్య కొట్ర లైన్ మెన్‌గా బాధ్యతలు చేపట్టగా, కుట్ర గ్రామ లైన్ మెన్‌గా పనిచేస్తున్న నాగేంద్ర వంగూరుకు బదిలీ అయ్యారు. పేరుతో పాటు మరి కొంతమంది బదిలీపై వెళ్లగా వారి స్థానాలలో మరికొంతమంది బదిలీపై మండలానికి వచ్చాయనట్లు ఏఈ పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యను అందించాలి

- మండల విద్యాధికారి చంద్రుడు

నవతెలంగాణ-వెల్దండ



ప్రభుత్వ పాఠశాలలో విద్యభ్యాసం చేసే విద్యార్థులకు ఉపాధ్యాయులు న్యాయమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి చంద్రుడు అన్నారు. మంగళవారం వెల్దండ మండల పరిధిలోని కుట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి చంద్రుడు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులలో విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను విని విద్యార్థుల క్రమశిక్షణ చదువులను అడిగి తెలుసుకున్నారు.

శిక్షణ సరే.. పట్టింపు ఏది..?

- తాగునీటి పైపులు లీకేజీలు
- అవే నీళ్లు తాగుతున్న పేదలు
- పట్టించుకోని అధికారులు
- రోగాల బారిన ప్రజలు



నవతెలంగాణ -ఉప్పునుంతల

ఈనెల అక్టోబర్ మొదటి వారంలో మిషన్ భగీరథ అధికారులు గ్రామ మంచి తాగునీటి సరఫరాపై సహాయకులకు ఉప్పునుంతల మండలంలో శిక్షణ కార్యక్రమం నాలుగు రోజులపాటు నిర్వహించారు. శిక్షణలో బోరు మోటర్లు, చేతిపంపులు, పైపులు లీకేజీలు, వాటర్ ట్యాంకుల పరిశుభ్రత, మరమ్మతులపై మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవో, ఎంపీవో పాల్గొని నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి నల్ల కనెక్షన్ ద్వారా మీరు ప్రజలలో నమ్మకం కలిగించాలని సూచించిన మాటలు నాటికి నిమ్మకు నీరెత్తినట్లుగా పంచా యతీ కార్యదర్శులు, నీటి సహాయకులు పెడచెవిన పెట్ట కుండా నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల ఆరోగ్యా లను మెరుగుపరచకుండా కలుషితం నీరు అందిస్తున్నారని చెప్పుకోవడానికి నిదర్శనంగా గువ్వలోనిపల్లి గ్రామంలో స్మశాన వాటిక బీటీ రోడ్డుపై బోరు మోటర్ పైపు లీకేజీతో నీరు ఉబికి వస్తూన్న నెలలు గడుస్తు న్న పట్టించుకునే నాథుడే లేడు, రాయిచెడు గ్రామంలో దళితవాడల్లో తాగునీటి పైపు లీకేజీ తో నీరు ప్రవహిస్తూ కుంటను తలపిస్తూ నివాస గృహాల వాకిట్లకి చేరి ఇంట్లోకి వెళ్లకుండా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. రోజువారీగా ఉదయం నీళ్ళ వచ్చినప్పుడు ఉబికి వస్తూ కుంటల మారి నల్లల కనెక్షన్ బందు చేసినప్పుడు అవే నీరు లోపలికి ఇంకి అవే నీరు తాగుతున్నామని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మనుషులకు రోగాలు వస్తున్నాయని, వాటిని పట్టించుకునేది ఎవరని మండిపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి, వాటర్ మాన్ తాగునీటి సరఫరా అవుతున్నప్పుడు గ్రామాలలో వీధి వాడలలో సందర్శించి తాగునీటి లీకేజీలపై శ్రద్ధ వహించి వెంటనే మరమ్మతులు చేపట్టి కలుషితం లేని మంచినీటి త్రాగునీరు అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

నెలరోజుల నుండి పైపులు లీకేజీ అవుతుంది..



ఉదయం పూట ప్రతిరోజు నల్ల వదిలినప్పుడు నెలరోజుల నుండి పైపులు లీకవుతున్నయ్. పట్టించుకునే వారు లేరు. లీకైన నీళ్ల మా ఇంటి ముందల వచ్చి చేరుతుంది. ఇంట్లోకి వెళ్లాలంటే ఇబ్బందయితుంది.

నీళ్ల ఇంట్లోకి రాకుండా మట్టితో అడ్డుకట్ట కట్టాం. లీకైన పైపు నీళ్ల మా ఇంటికి అవే నీళ్లు వస్తున్నయ్. మేము ఈ నీళ్లే తాగుతున్నాం. మాకు రోగాలు వచ్చి చచ్చినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

- ఇంజమూరి కాశమ్మ, రాయిచెడు గ్రామం

పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఎంపీకి వినతి



నవతెలంగాణ-కందనూలు

జిల్లాలో వరి, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ఎంపీ మల్లురవికి తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో పత్తి తీయడం ప్రారంభించి 15 రోజులు కావస్తున్న నేటి కూడా జిల్లాలో ఎక్కడ సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధర రూ.12వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో పత్తి సాగుచేసిన రైతులకు విత్తనాలు, ఎరువులు, యంత్రాల కిరాయి, లేబర్ చార్జీలు, పెట్టుబడి ఖర్చులు రెండింతలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సరిపోదన్నారు. కాబట్టి తక్షణమే రూ.12వేలకు కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలో గత 15 రోజుల నుండి వర్షాల వల్ల పత్తి తీసిన సందర్భంలో తడిసిన పత్తిని రంగు మారిన పత్తిని సైతం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాలో వరి కోతకు ఇప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయన్నారు. కాబట్టి జిల్లాలో గత సంవత్సరం కన్నా రెండింతలు వరి కొనుగోలు ఐకేపీ, పీఏసీఎస్, సివిల్ సప్లై, మెప్మా ఆధ్వర్యంలో వీలైనన్ని కేంద్రాలు ప్రారంభించాలన్నారు. సన్న వడ్లతో పాటుగా దొడ్డు వడ్లకు కూడా బోనస్ 500 రూపాయలు ఇవ్వాలని, గన్ని బ్యాగులు, లారీల కొరత లేకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24గంటల్లో రైతులకు అకౌంట్‌లో డబ్బులు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహ కార్యదర్శి ఎం.రమేష్, నాయకులు కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసాను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

రైతులకు రెండు లక్షల రుణమాఫీని, రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కారాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు లక్షల లోపు రైతు రుణాలు, రైతు భరోసా వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి నేటికీ సగం మందికి కూడా రుణాలు మాఫీ చేయలేదు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ ముగిసి రవి సీజన్ మొదలైన కూడా ఈ ప్రభుత్వం రైతు భరోసా ఒసే ఎత్తడం లేదని ఆయన విమర్శించారు. రైతు రుణాలు అన్ని అర్హతలు ఉన్నా కూడా వ్యవసాయ శాఖ సాంకేతికతలో రకరకాల కారణాలు చూపుతూ మొదటి విడత, రెండవ విడత, మూడవ విడతల అర్హత ఉన్నటువంటి రైతులకు కూడా పలు సాంకేతిక కారణాలు లేకున్నా కూడా రుణాలు మాఫీ చేయలేదని విమర్శించారు. ఆధార్ బ్యాంకు రుణం మ్యాచ్ కాలేదని, ఒకరి ఆధార్ ఇంకొకరికి లింకు అయిందని, ఒకరి ఫోన్ నెంబర్ ఇంకొకరికి లింకు అయిందని పలు రకాల కారణాలు చూపుతూ మాఫీ చేయలేదని విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని రైతు ఆధార్ నెంబరు వనపర్తి జిల్లాలోని ఇంకో రైతుకు లింకు అయిందని సాకు చూపెడుతూ అనేక రకాలుగా ఇబ్బందులు ఉన్నాయని మాఫీ చేయకపోవడం దుర్మార్గమని తక్షణమే అర్హత ఉన్న ప్రతి రైతు కూడా మొదటి రెండవ మూడవ విడతలలో మాఫీ కానీ రైతులందరికీ మాఫీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రేషన్ కార్డు లేనివారికి సర్వే చేస్తున్నారని రేషన్ కార్డు లేని వారు ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగస్తులేనని వారికి సర్వే చేయడం ఏంటని జిల్లాలోని రైతులు వాపోతున్నారు. పలు రకాల సాంకేతిక కారణాలతో మూడు విడతల్లో మాఫీ గాని రైతులకు వెంటనే సర్వే నిర్వహించి మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సింగల్ విండోలలో, ప్రభుత్వ బ్యాంకులలో రైతులకు రుణాలు ఉన్న వ్యవసాయ శాఖ సైట్‌లో రుణం లేనట్టు ఇంకోరకంగా సింగల్ విండోలలో బ్యాంకుల్లో రుణం లేకపోయినా వ్యవసాయ శాఖ సైట్లు రుణాలు ఉన్నట్లు బ్యాంకుల్లో తక్కువ రుణం ఉంటే మాఫీ ఎక్కువ ఉన్నట్టు రకరకాలుగా ఇబ్బందులు ఉన్నాయన్నారు. వాటన్నిటిని వెంటనే బ్యాంకు అధికారులు వ్యవసాయ శాఖ వాళ్ళు సమన్వయంతో సరిచేసి అర్హత ఉన్న ప్రతి రైతు కూడా వెంటనే రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా రుణాలు మాఫీ కానీ రైతులందరిని సమీకరించి కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో మండల నాయకులు ఎండి సలీం, బాలపేరు, కిరణ్, అశోక్, బత్తిని రాజు, బాలు నాయక్, రాజు, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు బాలకార్మికులకు విముక్తి



నవతెలంగాణ-తెలకపల్లి

పత్తి చేను పనులకు వెళ్ళిన బాలకార్మికులకు విముక్తి కలిగించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ నారాయణ మంగళవారం అందించిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామ శివారులో ముగ్గురు చిన్నారులు పత్తి చేనులో పనిచేస్తున్నారన్న సమాచారం రావడంతో ఆ గ్రామానికి వెళ్లి పరిశీలించి పత్తి చేనులో పనిచేస్తున్న ముగ్గురు చిన్నారులకు విముక్తి కల్పించి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచినట్లు హెడ్ కానిస్టేబుల్, చైల్డ్ లైన్ కేసు వర్కర్ కవిత, కౌసులర్ యశ్వంత్‌లు తెలిపారు. చైల్డ్ లైన్, కోనేర్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామ శివారులో జనంపల్లి మధుసూధన్ రెడ్డి అనే రైతు వ్యవసాయ పొలంలో పత్తి చేను పనులకు బల్మూరు మండల పరిధిలోని చెంచుగూడెంకు చెందిన ఇద్దరు అమ్మాయిలు ఉడుతనూరి మహేశ్వరి (12), శీలం గీతాంజలి(13), లింగాల మండల పరిధిలోని మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పి.కార్తీక్ (11)లకు విముక్తి కల్పించి వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి, అనంతరం తల్లిదండ్రులకు అప్పగించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18ఏళ్లలోపు పిల్లలను పత్తిచేను పనులకు పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లవకుశన్, కోనేర్ సంస్థ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్‌లు శ్రీనివాస్ యాదవ్, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొమురం భీం 123వ జయంతి



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదివాసుల గొంతుక కొమురం భీమ్ 123వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ ఆకుపచ్చని అడవుల్లో ఉదయించిన గొప్ప యుద్ధవీరులు పోరాటయోధులు గెరిల్లా యోధులు ఆదివాసీలు అడవిలో పుట్టి పెరిగి అక్కడే చనిపోయే వరకు అడవియే ప్రపంచం అడవిలోని ఆదివాసులు కొండదేవర కొయ్య దేవర సూర్యభగవానుని తమ ఆరాధ్య దైవాలుగా బలంగా నమ్ముతారు, తెల్లదొరలను నిజాములను, రజాకార్లను, దేశముఖ్ కులను దొర భూస్వాములను పటేల్ పట్వారి ఎదిరించిన గొప్ప పోరాట యోధులు ఆదివాసిలు. జల్ జంగల్ జమీన్ మనది అనే నినాదంతో గోండులను లంబాడీలను బోయలను చెంచులను సంఘటితపరచి పోరుబాటలో నడిపించిన యువకిశోరం కుమ్రంభీం మా గూడెంలో మా రాజ్యం అనే నినాదంతో గిరిజనుల అందరినీ ఏకం చేసి ప్రభుత్వం పై సమరం సాగించిన పోరాట యోధుడు కొమరంభీం స్వయం పాలనకై రాజ్యాధికారంపై ఆత్మగౌరవ పోరాటంలో ఆదివాసుల హక్కుల వేగుచుక్క జాతి విముక్తి పోరాటం నడిపి జగతి వెలుగు సూర్యుడులా నడిపించే పొద్దులా తిరిగి, కొండల్లో కోనల్లో ఆదివాసి గుండెల నాయకుడిగా నిజాం పాలనపై అగ్నికణమై అడవి బిడ్డల హక్కుల కోసం రణరంగం చేసిన యోధుడు కొమురం భీం. భూమి నీరు అడవిపై పూర్తి హక్కు ఉండాలని వీరోచితంగా పోరాడి దోపిడీ పీడనలకు, ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసుల గుండెల్లో కొమరం భీం, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, బిర్సాముండా వెలిగించిన తిరుగుబాటు పోరాటం మనమందరం కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్న శేఖర్, రాజప్ప, మహమూద్, కుములయ్య, అశోక్ కుమార్, ఇందుమతి, ఊర్మిళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి వారం రోజులు జైలు శిక్ష

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేటకు చెందిన యువకుడు సాయిరాంకు వారం రోజులు జైల్ శిక్ష విధించినట్టు ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారి, జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ మీడియాకు తెలిపారు. అచ్చంపేట యువకుడు చౌడవోని సాయిరాం, గత కొన్ని రోజుల నుంచి నాగర్‌కర్నూల్ మండలానికి చెందిన వివాహితను వేధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆకతాయి నుంచి నిరంతర వేధింపులు భరించలేక ఆమె షీ-టీంను ఆశ్రయించింది. సాయిరాం తరచూ కొత్త నెంబర్లతో ఫోన్ చేస్తూ మహిళను లైంగిక వేధింపులకు గురిచేసినట్లు షీ-టీం పోలీసులకు నిర్ధారణలో తేలింది. జిల్లా షీ-టీం అధికారులు విజయలక్ష్మి ఏఎస్ఐ, వెంకటయ్య హెడ్ కానిస్టేబుల్, సిబ్బంది సహాయంతో అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశామన్నారు. న్యాయస్థానంలో సాయిరాంకు రెండవ తరగతి న్యాయమూర్తి వారం రోజులు జైలు శిక్ష విధించారని ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారి తెలిపారు. గతంలోనూ సాయిరాంపై ఈవ్ టీజింగ్ కేసు ఉందని, ఇది రెండవసారి అన్నారు. ఎవరైనా మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు, బాలికలు ఎవరికైనా వేధింపులు ఎదురైతే వెంటనే షీ-టీం వారి 8712657676 నెంబర్‌కు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని అదనపు ఎస్పీ సూచించారు.

విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని నాగనూల్ కేజీబీవీ విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించామని మహిళా సేఫ్టీ వింగ్ అధికారి, అదనపు ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు, మహిళలు ఎక్కడైనా వేధింపులకు గురైతే ధైర్యంగా ముందుకు వచ్చి షీ-టీంకు ఫిర్యాదు చేస్తే ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. మహిళల కోసం అండగా ఉన్న చట్టాలు, శిక్షలను వివరించారు. బాధితులు డయల్ 100కు లేదా 8712657676 షీ-టీం నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా షీ-టీం ఇన్చార్జి విజయలక్ష్మి, భరోసా కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీలత, కేజీబీవీ ఇంచార్జీ శశికళ, అధ్యాపకులు, విద్యార్థులు, షీ-టీం సభ్యులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలో బర్కత్‌పల్లి గ్రామానికి చెందిన రాములు ఇటీవల మృతి చెందారు. రాములు కుటుంబాన్ని మాజీ వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్ గ్రామస్తులతో కలసి పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట రేపని అంజయ్య, కెంచ్చ యాదయ్య, గొడుగు వెంకటయ్య, గొడుగు జంగయ్య, పాల వెంకటయ్య, రేపని మల్లేష్ ఉన్నారు.

నూకం వెంకటయ్యకు.. మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు

నవతెలంగాణ-వెల్దండ



మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన నూకం వెంకటయ్య మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డును మంగళవారం అందుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నూకం వెంకటయ్య ముదిరాజ్ సంఘ కార్యక్రమాల్లో చేసిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగాను ఈ అవార్డును హైద్రాబాద్‌లో మాత్మ గాంధీ గ్లోబల్ సొసైటీ చైర్మెన్ నిరంజన్, సుప్రీమ్ కోర్టు అడ్వకేట్ డీఎల్. పాండుల చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డుకి ఎంపిక చేసిన పలువురికి వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఆర్.శంకరన్ జీవితం ఆదర్శం

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్ఆర్.శంకరన్ జయంతి, స్వేరోస్ ఆవిర్భావ దినోత్సవాన్ని స్వేరోస్ జిల్లా నాయకులు పూల మాలలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వేరోస్ జిల్లా అధ్యక్షులు బండమీది కృష్ణ మాట్లాడుతూ ఎస్ఆర్.శంకరన్ 1984లో బడుగు బలహీన వర్గాల పేద పిల్లల కోసం సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించారన్నారు. తమిళనాడు రాష్ట్రంలో జన్మించిన ఎస్ఆర్.శంకరన్ కలెక్టర్‌గా సేవలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి పాకుల శివశంకర్, జాయింట్ సెక్రెటరీ బాబు రాము, అంతటి ఆనంద్, చంద్రకంటి బాలకృష్ణ, తూడుకుర్తి అంజి, అన్వేష్, శ్రీకాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన తహసిల్దార్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహ ప్రతిష్టకు మంగళవారం వాసవి క్లబ్ ఇంట ర్నేషనల్ గవర్నర్ జగదీష్ గుప్తా, మండల వాసవి క్లబ్ అధ్యక్షులు పూల చంద్ర మౌళి, వాసవి క్లబ్ సభ్యులు గాంధీజీ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, సాతాపూర్‌లో విద్యార్థులకు నోటు పుస్తకాలను, గోడ గడియారాన్ని అందజేశారు. దేవుని తిరుమలాపూర్‌కు చెందిన సరితకు కుట్టుమిషన్ అందజేశారు. కార్యక్రమంలో రిలియన్ చైర్మన్ మల్లేష్, వనిత క్లబ్బు మండల అధ్యక్షురాలు వనిత, ప్రధాన కార్యదర్శి గుంత సుధాకర్, ఉపాధ్యక్షుడు జనంపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారి పద్మమ్మ, సభ్యులు కంచర్ల స్వాతి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలి : ఆర్డీఓ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని నారాయణపేట ఆర్డీవో మధు మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని విసి హాలు లో మాదకద్రవ్యాల నిషేధం(యాంటీ నార్కోటిక్) పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, జూనియర్, డిగ్రీ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. సిఐ శివశంకర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి సాగు, సరఫరాకు సంబంధించి జిల్లాలో నమోదైన కేసుల గురించి వివరించారు. జిల్లా లో మరెక్కడా ఇలాంటి కేసులు నమోదు కావడానికి వీలు లేకుండా రెవెన్యూ వ్యవసాయ శాఖ, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డీవో కోరారు. అధికారులు మాదకద్రవ్యాల నిషేధంపై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టాలని చెప్పారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిషేధించాలన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మాదకద్రవ్యాల నిషేదిత జిల్లాగా నారాయణపేటను మార్చాలని, అందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డ్రగ్ ఇన్స్పెక్టర్ విజయ్, వైద్యశాఖ ప్రోగ్రాం అధికారి రాఘవేందర్ రెడ్డి, సత్యనారాయణ, డీఐ ఈఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ సైక్లింగ్ పోటీలలో.. మాగనూర్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - మాగనూర్

పది కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలలో మాగనూరు మండలం , వడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తిమ్మప్ప, వంశీ ,అరవింద్, నవీన్, వరుణ్ పాల్గొని ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల జీహెచ్ఎం గురురాజారావు, పీడీ రేణుక తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీ. మల్లారెడ్డి, బీ. విజయకాంతరావు ఆదేశాలమేరకు.. నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ బీ. గోపాలం ఆధ్వర్యంలో నారా యణపేట జిల్లా స్థాయి సైకిలింగ్ పోటీలు ఈ నెల 20న మక్తల్ మిని స్టేడియం గ్రౌండ్లో నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు నవంబర్ 4 నుంచి 6 వరకు జనగాం జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ మొదటిసారిగా మా పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, క్రీడలకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యా ర్థులను, అందుకు కృషి చేసిన పీడీ రేణుకను హెచ్ఎం అభినందించారు. రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా సైక్లింగ్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి బీ.గోపాలం, పాఠశాల జీహెచ్ఎం గురు రాజారావు ,ఉపాధ్యా యబృందం, విద్యార్థులు, గ్రామప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు అభినందించారు.

అయోడిన్ లోపంపై అవగాహన

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని గ్రామ పంచాయతీ భవనం దగ్గర వైద్యశాఖ ఆధ్వర్యంలో అయోడిన్ లోపించడం వలన కలిగే రుగ్మతలపై ఉప్పు పరీక్ష చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఉప్పులో అయోడిన్ లోపించడం వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరోగ్య విస్తరణ అధికారి ఆరోగ్య పర్య వేక్షకులు , ఆరోగ్య కార్యకర్తలు ఎం పీ ఓ లక్ష్మి నరసింహారాజు , గ్రామ పంచా యత్ కార్యదర్శి శ్రీనివాసరావు గ్రామపంచాయతీ సిబ్బంది ,అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పొగ సేవించడం వల్ల జరిగే అనార్థాలపై అవగాహన..

మండల కేంద్రమైన ఊట్కూర్ లోకి తెలుగు ఉర్దూ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో పొగ ఉత్ప త్తులను సేవించడం వల్ల జరిగే అనర్థాల గురించి పొగాకు రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ పాటుపడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ డాక్టర్ ఆరోగ్య విచారణ అధికారి , పర్యవేక్షకులు , ఆరోగ్య , ఆశా కార్యకర్తలు , ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధ్యాయుల ఊరు ఊట్కూర్ అని మరోసారి నిరూపించడం జరిగిందని తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉట్కూరు మండల అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సీపీఎస్ పాఠశాలలో ఊట్కూర్ గ్రామం నుంచి 2024 డీఎస్సీలో ఎంపికైనా ఏడుగురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా. తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఊట్కూర్ గ్రామం నుంచి అనేక మంది ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం కనకప్ప ఆర్య మాట్లాడుతూ పాలమూరు జిల్లాలోనే ఉట్కూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు , చాలా ప్రాంతాలలో పనిచేస్తు న్నారన్నారు.అంతకుముందు నూతన ఉపాధ్యాయుడిగా ఎంపికైన మొనప్ప, అశోక్ , రాణి . మ హేష్, భారతి, ప్రదీప్. మాలతీలత మాట్లాడుతూ తమ అను భవాన్ని వారు పడిన కష్టాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి నరసింహ, మాజీ జెడ్పీటీసీ అరవింద్, మాజీ ఎంపీటీసీ హనుమంతు, హాజమ్మ, జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, తపస్ మండల కార్యదర్శి గోపాల్, కర్ణాకర్, భాస్కర్ , బన్నెష్, నర్సిం ములు, పృథ్వీరాజ్, సందీప్, దశరథ్, శ్రీనివాస్, రణవీర్, బాలప్ప పాల్గొన్నారు.

పీఆర్సీ ప్రకటించాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ - మాగనూర్

పెండింగ్ డీఏలు ఇవ్వాలని, పీఆర్సీని ప్రకటించాలని తపస్ నాయకులు నల్ల బ్యాడ్జీల నిరసనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్క రిం చాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు.. మండలంలో పాఠశాల స్థాయిలో నల్ల బ్యాడీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాగనూరు, కృష్ణ నాయకులు రామ్మోహన్, బాబు రెడ్డి, నర్సిం లు, నర్మదలు మాట్లాడుతూ ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టడం, నూతన నియమాకాలు వెంటనే పూర్తి చేయడం ఎంతో అభినందనీయమే కానీ ఉపాధ్యాయ, ఉద్యోగులకు హక్కుగా రావలసిన డీఏలు, పీఆర్సీని గతంలో ఎన్నడూ లేని విధంగా జాప్యం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మక్తల్

పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు.. మక్తల్ మండలంలోని పాఠశాల స్థాయిలో తపస్ నాయకులు నల్ల బ్యాడ్జీల తో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాకేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు హక్కుగా రావలసిన డీఏలు, పిఆర్సిని గతంలో ఎన్నడూ లేని విధంగా జాప్యం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరయ్య ,ఉపాధ్యాయులు సుధీర్ హెగ్డే, మల్లికార్జున్ మైనోద్దిన్,ప్రసన్న కుమారి,రేణుకా,సుభాషిణి, విజయశ్రీ, అరుణ జ్యోతి, జ్ఞానేశ్వరి, శ్రీదేవి, పరంజ్యోతి , తపస్ నాయకులు నరసింహ, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణ పేట జిల్లా కేంద్రం లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల అన్ని యుబర్ బ్యాంకు ఖాతాలు పాఠశాల యాజమాన్య కమిటీ, మధ్యాహ్న భోజనం,అమ్మ ఆదర్శ పాఠశాల ల ఖాతా లు కేవలం నారాయణ పేట కెనరా బ్యాంకు లోనే ఉండడం వల్ల బాగా ఇబ్బందిగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉందని తెలిపారు. బ్యాంకు ఏజీఎంతో పీఆర్టీయూ నాయకులు మాట్లాడుతూ వెంటనే సిబ్బందిని నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వై. జనార్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీ.వెంకట్ రెడ్డి, నారాయణ పేట మండలం అధ్యక్షులు రఘువీర్, కృష్ణ , అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మాగనూర్ : మండలంలోని మాగనూర్, వడ్వట్, అచ్చంపేట, ఓబులాపూర్, పెగడబండ, అమ్మపల్లి, వర్కూర్, గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయుచున్న మాగనూరు విద్యుత్ సబ్‌స్టేషన్ 33 కేవీ బుధవారం మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ గంగాధర్ మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దు
- పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్

నవ తెలంగాణ - కోస్గి

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు యువత మాధకద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా నాయక్ ,ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. మంగళవారం కోస్గి కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన సదస్సు లో విద్యార్థులకు అవగాహన చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల జిల్లా కలెక్టరేట్లో డ్రగ్స్ నిరోధంపై జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నమనీ యాంటీ డ్రగ్స్ కార్యక్రమాల్లో భాగంగా స్పెషల్ డ్రైవ్‌ను మొదటగా కోస్గిలోనే చేపట్టామన్నారు. జిల్లాలో డ్రగ్స్ ప్రభావం అంతగా లేకున్నా, హైదరాబాద్ లాంటి మహానగరం ప్రభావం పట్టణ ప్రాంతాలపై ఉంటుందని, డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి నిర్మూ లించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకొని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, దీనిపై యువత చైతన్యం కలిగి ఉండా లన్నారు. మన పరిసరాలలో ఎవరైనా డ్రగ్స్ విక్రయి స్తున్నారని తెలిస్తే సామాజిక బాధ్యతగా అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోని అన్ని కళాశాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్స్ క్లబ్ లు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. నారా యణపేట జిల్లాతో పాటు, కొడంగల్ నియోజకవర్గం కూడా డ్రగ్స్ నిషేధిత ప్రాంతాలుగా మార్చేందుకు ప్రతి ఒక్కరు







సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున విద్యార్థులకు యువతకు అవగాహన కల్పిస్తున్నామని, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తు వైపు ముందుకు సాగాలన్నారు. సమాజంలో ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదక ద్రవ్యాలు సమూలంగా నిర్మూలించటలో యువత పోలీసువారికి సహకరించుటలో కీలక పాత్ర పోషించాలని కోరారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యుల సత్సంబంధాలుకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఆయన సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా దాన్ని ఆదిలోనే తుంచి వేయాలని కోరారు. ఎవరైనా నిషేధిత మాదక ద్రవ్యాల సమాచారాని తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రగ్స్ సమాచారం తెలిస్తే సెల్. 8712671111 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారం ఇవ్వాలని తెలి పారు. డ్రగ్స్, గంజాయి, కొకెన్ లాంటి మత్తు పదా ర్థాలు విక్రయించిన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చ రించారు. నిర్మూలించాలంటే ప్రజలు యువత పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులు, యువత, ఉపాధ్యాయులు అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. యాంటీ డ్రగ్స్ పై చేపట్టిన సంతకాల సేకరణలో కలెక్టర్, ఎస్పీ, పుర ప్రముఖులు సంతకాలను చేశారు. అనంతరం శివాజీ చౌరస్తా నుంచి రామాలయం వరకు భారీ ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్, డీఆర్డీఓ మొగులప్ప, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, పీడీఓ శ్రీధర్, కోస్గి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సీఐ దస్రు నాయక్, ఎస్ఐ బాల్ రాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘు వర్ధన్ రెడ్డి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ - కోస్గి

గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్య సదుపాయాలు అందుతున్నాయా లేదా అని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ , ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడి కల్ ఆఫీసర్ అనుదీప్ తో ఆసుపత్రికి అవస రమైన మందుల వివరాలను , ఆస్పత్రికి కొరత ఉన్న మం దుల ఇండెంట్‌ను తనకు పంపించాలని సూ చించారు. ఆసుపత్రికి జనరేటర్, రోగుల బంధువుల విశ్రాంతి షెడ్ అవసరం ఉందని కోరారు. పాత భవనాన్ని కూల్చివేసి ఆ స్థలంలో షెడ్డును నిర్మిం చాలని కలెక్టర్ ఆదేశించారు. రాత్రివేళలో ఒక పోలీస్ కానిస్టేబుల్ ను ఆస్పత్రి లో భద్రత కోసం పంపిం చాలని కోరడంతో స్పందించిన ఎస్పీ రాత్రి వేళలో పెట్రోలింగ్ పార్టీ ఉంటుందని, ప్రత్యేకంగా ఆస్పత్రి లో పెట్రోలింగ్ చేసేలా స్థానిక పోలీసులను ఆదేశిస్తా మనీ అన్నారు. ఆస్పత్రిలో సీసీ కెమెరాలు ఉన్నా యా? లేదా? అని తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ కలిసి ఆస్పత్రిలోనీ జనరల్, మెయిల్,





ఫిమేల్, నర్స్, మెడికల్, రికవరీ, పీడియాట్రిక్ వార్డులను పరిశీలించారు. ఆయా వార్డులలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఇటీవలే ప్రసవం చేసుకున్న ఓ తల్లి వద్ద కు వెళ్లిన కలెక్టర్ తల్లి ఒడిలో ఉన్న ముద్దులొలికే పసి పాపను చూసి ఎంత బరువు ఉన్నాడని పరిశీ లించారు. ఆస్పత్రికి సరిపడా వైద్య సిబ్బంది ఉ న్నారా అవసరమైతే తనకు తెలియజేయాలన్నారు. ఆస్ప త్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని, ఎంతమంది స్పెషలిస్టులు ఉన్నారని, ఆస్పత్రి పరిక రాలను వినియోగిస్తున్నారా కలెక్టర్ ఆరా తీశారు. పరికరాలను వినియోగించకపోతే నారాయణపేట ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మార్కెట్ చైర్మన్ భీమప్ప, వైస్ చైర్మన్ గిరి ప్రసాద్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుండుమల్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించేందుకు వెళ్లారు. కేంద్రానికి తాళం వేసి ఉండడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ 12:30 గంటలకే కేంద్రాన్ని ఎలా మూసివేస్తారని, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ను కలెక్టరేట్ కు పిలిపించాలని పీ.ఆర్. ఏఈ విలోక్‌కు సూచించారు.

ప్రభుత్వం కట్టాల్సిన కరెంట్ బిల్లు రైతుల నెత్తిపై..

- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఫ్టులకు గత ప్రభుత్వాలు ఎన్నడు కరెంట్ బిల్లు మోపలేదని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తన నివాస గృహంలో రైతుల పక్షాన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణా మండలం పుంజనూరు గ్రామంలో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అనుసంధానం తోటి ప్రభుత్వమే లిఫ్టు కరెంట్ బిల్లు చెల్లించాల్సి ఉంటుందని, ప్రస్తుత మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలోని పుంజనూర్ లిఫ్టు కరెంట్ బిల్లు చెల్లించాలని రైతులకు నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముడుమాల్ ఎత్తిపోతల పథకం శ్రీ రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ వారికి కరెంట్ బిల్లు చెల్లించాలంటూ 01/07/2024న రెండు కోట్ల 43 లక్షల 338 రూపాయలతో ఒక నోటీసు జారీ చేయడంతో పాటు 01/10 2024న రెండు కోట్ల 63 లక్షల 17512 రూపాయలు చెల్లించాలంటూ మరో నోటీసు జారీ చేయడం చూస్తుంటే రైతుల పైన ప్రభుత్వం కరెంట్ బిల్లు మోపి చివరకు లిఫ్ట్ లను బంద్ చేసి రైతులను ఆగం చేయాలని రేవంత్ రెడ్డి సర్కార్ ఆలోచన చేస్తుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం లిఫ్ట్ లకు కరెంట్ బిల్లు చెల్లించాలంటూ నోటీసులు ఇవ్వలేదని , ప్రస్తుతం తెలంగాణలో మార్పు కోసం నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతు నెత్తిన కరెంట్ బిల్లు



కట్టాలంటూ నోటీసులు ఇవ్వడం చూస్తుంటే గత ప్రభుత్వంలో రైతులకు రావాల్సిన రైతుబంధును సైతం మింగేసి నేడు కరెంట్ బిల్లుతో రైతులను కష్టాలపాలు చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగ ఇరిగేషన్ అధికారులు స్పందించి పుంజనూర్ లిఫ్టు పరిధిలోని పుంజనూర్ కోల్పూర్ సత్యరం ముడుమాల్ గజరం దొడ్డి గ్రామాల రైతులకు కరెంట్ బిల్లు మోత వేయకుండగా ప్రభుత్వం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని , లేనిపక్షంలో రైతుల పక్షాన భారత రాష్ట్ర సమితి తరపున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ముక్తల్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, గుర్లపల్లి గాలి రెడ్డి , టీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు నర్సింహారెడ్డి , ఈశ్వర్ యాదవ్ , స్వామి , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు హక్కులు కల్పించాలి

- రాష్ట్ర సహాయ కార్యదర్శి దశరథ్

నవ తెలంగాణ - నారాయణపేట

వికలాంగులపై ప్రభుత్వాలు చూపించాల్సింది దయ జాలి కాదని వికలాంగులకు హక్కులను కల్పించాలని సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దశరథ్ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పిఆర్డీ) జిల్లా ప్రథమ మహాసభలకు ముఖ్య వక్తగా ఆయన హాజరై మాట్లాడుతూ వికలాంగుల పింఛన్, పెరుగు తున్న ధర లకు అనుగనంగా కనీసం పదివేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని, వికలాంగులకు సహాయ పడుతున్న సహాయకులకు పింఛన్ అమలు చేయాలన్నారు. స్వయం ఉపాధి కోసం వికలాంగులకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పింఛన్ ప్రతినెల 5వ తేదీ లోపల అందిం చాలని కోరారు. వికలాంగులకు కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సోచనీయమన్నారు .వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కె. కాశప్ప సంఘం జిల్లా కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టాడు .. వికలాంగులకు సమస్య ఏదైనా వాళ్ల సమస్యల పరిష్కారం కోసం సంఘం తరపున నిరంతరంగా పోరాడుతున్నామని తెలిపారు. వికలా ంగుల హక్కుల జిల్లా గౌరవ అధ్యక్షులు బీ.బల్ రామ్ మాట్లాడుతూ వికలాంగుల పట్ల సమాజంలో చిన్న చూపు చూసే పద్ధతిని మానుకోవాలని అన్నారు. ఇటీవలనే ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వికలాంగులను కించపరిచేటట్లు మాట్లాడారని విమర్శించారు. వికలాంగులను కించపరచడం గాని



వికలాంగులపై దాడికి పూనుకొన్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ వికలాంగులు చేస్తున్న ఉద్యమానికి సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి రాధమ్మ అధ్యక్షత వహించారు. అంతకుముందు మహాసభల ప్రారం భానికి ముందు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం జండాను ఆ సంఘం అధ్యక్షులు కాశప్ప ఆవిష్కరించారు. ఇటీవల మరణించిన ప్రొఫెసర్ జి. ఎన్. సాయిబాబాకు సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి కి నివాళు లర్పించి నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు బాబు ,కృష్ణ, మల్లేశు, రాములు స్వరాజు,శ్రీనివాస్ రెడ్డి, బసవరాజ్, బాలరాజ్ ,నరసప్ప, లింగమ్మ ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పవన్ జిల్లా నాయ కులు భాను తదితరు లతో పాట 100 మంది వికలాంగులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీకి కాంగ్రెస్ మద్దతా..?

- ఇథనాల్ కంపెనీ రద్దు పోరాట కమిటీ



నవ తెలంగాణ - మరికల్

కాలుష్యకారక ఇథనాల్ కంపెనీకి కాంగ్రెస్ మద్దతా.. అని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు పోరాట కమిటీ ప్రశ్నించింది. ఇథనాల్ కంపెనీ వల్ల నీటి కాలుష్యం, గాలి, భూమి, భూగర్భ జలాల కాలుష్యం, వాగుల కాలుష్యం, జంతు జీవ జాలాలకు ప్రమాదకరమని, రామన్ ఫాడ్ డ్యాం కాలుష్యం, కృష్ణానది కాలుష్యం మొత్తంగా పర్యావరణానికి జీవ వైవిద్యానికి ప్రమాదకరంగా తలపెట్టిన ఈ ఇథనాల్ కంపెనీ, పాలసి రద్దు చేయాలని రాజ్యాంగబద్ధ పద్ధతిలో రెండు సంవత్సరాల పాటు ఆందోళన కార్యక్రమాలు మూడు నియోజకవర్గాల కేంద్రంగా 6 మండలాల్లో ధర్నాలు, 150 గ్రామాల్లో ప్రచారం, 180 కిలోమీటర్ల పాదయాత్ర, సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహించి ఇథనాల్ కంపెనీ వల్ల జరిగే నష్టాలను ప్రజలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కంపెనీ యజమాన్యాలు సహించలేక ప్రజలపై దమనకాండకు పాల్పడారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రస్తుత ఎమ్మెల్యేలు జీ. మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పిలవకపోయినా కూడా పరిగెత్తుకుంటూ వచ్చి ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేసి, నేడు అధికారంలోకి రాగానే రైతులపై రౌడీషిట్ పెట్టిడం అంటే ఏరు దాటకముందు ఏరు మల్లన్న ఏరు దాటినంక బోడ మల్లన్న అన్నట్లు తమ మద్దతు కంపెనీకే అని చాటుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైపు నిలబడి ఈ కాలుష్యకారక ఇథనాల్ కంపెనీని రద్దు చేయిస్తుందని నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీని ఓడించి, కాంగ్రెస్ పార్టీని గెలిపించారనే విషయాన్ని వారు మరిస్తే భవిష్యత్తులో మీకు అదే గతి పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం కంపెనీ పరిసర గ్రామాల ప్రజలు ఆ కాలుష్యం బారిన పడి మూగ రోదనగా భరిస్తున్నారన్నారు. ఆ కంపెనీ విడుదల చేసిన కాలుష్యపు నీటిలో తెలియని అభం శుభం తెలియని పసిపిల్లలు ఆడుకోవడంతో చర్మవ్యాధులకు గురయ్యారని, ఆ నీటిని తాగిన పశు వులు, చేపలు చనిపోయాయి. ప్రస్తుతం కంపెనీ వెదజల్లే కాలుష్యపు గాలి వలన కంపెనీ పరిసరాల పంట పొలాల్లో కూలీలు పని చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న మన్నేవాగు ఉధృతంగా ప్రవహించినప్పుడు కంపెనీ వ్యర్థాలను ఆ వాగులో వదిలేశారని, ఇలాంటి సందర్భంలో రైతులపై పోరాట కమిటీ ప్రతినిధులపై పెట్టినటువంటి అక్రమ కేసులు, రౌడీ షీట్లు రద్దు చేయాలని, కంపెనీ వెదజల్లే గాలి, నీటి కాలుష్యాన్ని కట్టడి చేయాలని మొత్తంగా ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు పోరాట కమిటి డిమాండ్ చేసింది.

వైభవంగా 3వ రోజు సాప్తాహిక హోమం

నవతెలంగాణ - మక్తల్

శ్రీపాద వల్లభాపురం క్షేత్రంలో జగద్గురు దత్తాత్రేయ స్వామి మహా సంస్థాన పీఠం పసుపుల గ్రామం శ్రీపాద వల్లభాపురం నందు విశ్వశాంతి మహా యాగం తేదీ 20 -10 -24 నుంచి 26-10 -2024 వరకు , సప్త సహస్ర శ్లోక రూప శ్రీ గురు చరిత్ర సాప్తాహిక హోమం స్త్రీలు, పురుషులచే నిర్వహి స్తున్నట్లు శ్రీ దత్త పీఠం ట్రస్ట్, దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ హోమంలో అందరూ పాల్గొనవచ్చని కమిటీ సభ్యులు తెలిపారు. తేది 20 10 2024 ఆదివారం నుంచి 26-10-2024 శనివారం వరకు నిత్య కార్యక్రమ ములు , ప్రతిరోజు ఉదయము ఎనిమిది గంటలకు యాగశాల ప్రవేశం, హెూమ పూర్ణాహుతి అనంతరం మహా మంగళారతి తీర్థ ప్రసాద వితరణ అన్న సమారాధన జరుగును, మంగళవారం మూడవరోజు సాప్తాహిక హోమం ఘనంగా నిర్వహించారు. పూర్ణాహుతి అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. శ్రీపాదుల వారు నిత్యం దర్బారు నిర్వహించి దీనులకు భక్తులకు ఆర్తి బాపిన ప్రదేశమే " శ్రీపాద శ్రీ వల్లభాపురం." శ్రీపాద స్వామి స్వయంగా ఇచ్చట మందిరం నిర్మించమని విఠల్ బాబా వారిని ఆజ్ఞాపించారు. దీంతో ఈ క్షేత్రంకు శ్రీపాద శ్రీవల్లభాపురం అని పేరు వచ్చిందని అన్నారు. ప్రజలందరూ సాప్తాహిక హోమంలో పాల్గొని శ్రీపాద వల్లభ స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఆగిన లారీని ఢీకొని.. ద్విచక్రవాహనాదరుడు మృతి



నవ తెలంగాణ - క్రిష్ణా

ఆగి ఉన్న లారీని ఢీకొని.. ద్విచక్రవా హనాదరుడు మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలోని గుడెబాలురు గ్రామ శివారులోని 167వ జాతీయ రహదారి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మంగలి చంద్రశేఖర్ తన ద్విచక్ర వాహనం పై వస్తుండగా చెక్ పోస్ట్ ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద ఆగిన లారీని వెనుక నుంచి ఢీకొని అక్కడిక్కడే మృతి చెందాడు. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే పోలీసులుకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అంబులెన్సులో మక్తల్ ప్రభుత్వ అస్పత్రి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ 5

సమగ్ర తెలుగు దినపత్రిక

జోగులాంబ - గద్వాల

బుధవారం | అక్టోబర్ 23, 2024 | www.navatelangana.com



ప్రభుత్వ జూనియర్ కాలేజీ .. మంజూరు చేయాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

శాంతినగర్ మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని జిల్లా నోడల్ అధికారి హృదయ రాజుకి బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డేపల్లి మండలంలో పదో తరగతి పాసైన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువును కొనసాగించాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంది. అక్కడ డిగ్రీ కళాశాల ఉందని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉంటే విద్యార్థులకు విద్య మరింత దగ్గరయి వాళ్లకు చదువుకోవడానికి సులభంగా ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా చదువును మధ్యలో ఆపకుండా ఉండడానికి ఉపయోగముంటుందని అన్నారు.శాంతినగర్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు సంబంధించిన ఫైలు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఆగిపో యిందని, మీరు దానిని ముందుకు తీసుకవెళ్లే విధంగా, మంజూరయ్యేవిధంగా కృషి చేయాలని నోడల్ అధికారిని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం కమిటీలను అన్ని ప్రభుత్వ, ప్రయివేట్, ఒకేషనల్ జూనియర్ కాలేజీల్లో వేయడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాధవ్, గోపాల్ ఉన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని గొర్లఖాన్దొడ్డి గ్రామ రైతు వేదికలో వేస్తే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో వరి, పత్తిలో సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి తప్పెట్ల,మొరుసులో అక్షర ఎరువుల దుకాణం మాచర్లలో మన గ్రోమోర్ , అగ్రోస్ కేంద్రం గొర్లఖాన్దొడ్డిలో శ్రీ వెంకటేశ్వర ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. గోడౌన్లో ఉన్న బస్తాలను ఈ పాస్ లోని బస్తాలను పరిశీలించారు . గోడౌన్ లో ఉన్న బస్తాలు ఈ పాస్ లో ఉన్న బస్తాల సంఖ్య ఒకే విధంగా ఉండాలని సూచించారు. ఎం ఆర్ పీ ధరలకు మించి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణ యజమానులను హెచ్చరించారు. ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల పంపిణీ



నవతెలంగాణ - గట్టు

భవిష్య భారత్ స్వచ్ఛంధ సేవా సంస్థ, ఎల్ టి ఐ మైండ్ ట్రీ ఫౌండేషన్ వారి సహకారంతో మండలంలోని, తుమ్మల చెరువు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సేంద్రియ పద్దతిలో మిరప, వరి వేరుశనగ పంటలను ఎలా పండించాలి అనే దానిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జీవనోపాధి అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయటం వలన పంటకు అయ్యే ఖర్చులను తగ్గించుకొని ఆవు పంచికం, పేద, ప్రకృతిలో దొరికే వాటితో చెట్ల ఆకులతో మనం మందులను తయారు చేసుకోవచ్చునని అన్నారు.ఇలా చేయడం వల్ల ముందుగ మన కుటుంబం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని , అలాగే ఆరోగ్య కరమైన భూమి, నీరు గాలిని మన తరువాత తరాల వారికి అంధజేయవచ్చునని రైతులకు సూచించారు. అలాగే వేపనూనె వల్ల ఉపయోగాలను వివరించారు. అనంతరం రైతులకు వేపనూనెను 75 శాతం సబ్సిడీతో 30మంది రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో , భవిష్య భారత్ సిబ్బంది వెంకటేశ్వర్లు, హరికృష్ణ, కార్యక్రమ సహాయ కమ్యూనిటీ ఆర్గనైజర్ హాలింపాషా రైతులు, భాస్కర్, గోవిందు, నర్సింహులు,సవరెడ్డి, నారాయణ,బీమన్న, చందుపాషా రైతులు పాల్గొన్నారు.

ఆరోపణలు నిరాధారమని రుజువు చేయాలి

- ఎదురుదాడి సమంజసం కాదు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయకుమార్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

చిన్నోనిపల్లి రిజర్వాయర్లు జరిగిన అక్రమాలపై తాను చేసిన ఆరోపణలు నిరాధారమైతే రుజువు చేయాలి తప్పా ఎదురు దాడికి దిగడం సమంజసం కాదని బీ.ఆర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాను సోమవారం సమావేశం పెట్టి చిన్నోని పల్లి రిజర్వాయర్ లో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అనుచరులు చేసిన దోపిడీని ఆధారాలతో చూపించాను నిజంగా మీరు 244 ఎకరాలు ప్రభుత్వ భూమిని పేద అమాయక రైతులను అడ్డుపెట్టుకొని దొంగ రికార్డులు సృష్టించి దొంగ బిల్లుల అవార్డు చేపించే కుట్ర చేయకపోతే విచారణకు ఆదేశించమని మీరే సిట్టింగ్ జడ్జీతో కానీ లోకాయుక్త , విజిలెన్స్ డిపార్టుమెంట్ ను కోరవచ్చుకదా అని అన్నారు. నిజంగానే జరిగిన అక్రమ వ్యవహారంలో ఎమ్మెల్యే పాత్రగానీ ఆ యన ఏలుబడిలో నడుస్తున్న నాయకులు రెవెన్యూ అధికారుల పాత్ర కానీ లేదని మీరు నమ్మించే ప్రయత్నం చేసినా నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా నేను చేసిన పోరాటాలు, నాపై మోపబడిన కేసుల వివరాలు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ రికార్డులలో భద్రంగా నమోదై ఉన్నాయని, అంతేకాదు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పలు మార్లు జైలు జీవితం అనుభవించిన రోజులు ఉన్నాయని, మీరు కావాలి అంటే వెళ్లి రికార్డులు చూసుకో వచ్చున్నారు. నేను మీ నాయకుడిలా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వ్యక్తిని కాను... అధికారమే పరమావధిగా పార్టీలు మారి రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్న నాయకులలా ఏనాడు రాజకీయాలు చేయలేదన్నారు. ఎక్కడ ఉన్నా నమ్మిన సిద్ధాంతం కోసం ఆత్మ గౌరవంతో పని చేయడమే తప్పా మరోటి ఆశించే వ్యక్తిని కాదని అన్నారు.

లక్ష్మీరెడ్డి పార్థీవ దేహానికి నివాళి



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలం నాగర్ దొడ్డి గ్రామానికి చెందిన లక్ష్మీ రెడ్డి సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో హఠాన్మరణం పొందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ధరూర్ మండల విద్యుత్తు లైన్ ఇన్స్ పెక్టర్ లు బీ.వెంకట రాములు, కె.కృష్ణ కలిసి లక్ష్మి రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

రైతు సదస్సు పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రైతు సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సౌజన్యంతో జరగబోయే గద్వాల రైతు సేవా సమితి ఆధ్వర్యంలో గద్వాల రైతు సద స్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సదస్సులో గద్వాల నియోజకవర్గం లోని రై తులు, ప్రజలు , సీనియర్ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను.. జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి సీపీఐ(ఎం) శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 25 26 తేదీలలో జిల్లా కేంద్రంలోని స్థానిక అనంత కన్వెన్షన్ హాల్లో సీపీఐ(ఎం) 3 వ జిల్లా మహాసభలు జరగనున్నాయని తెలిపారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, టీ.సాగర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపీ రమణ హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లా ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు పూర్తయినప్పటికీ, విద్య వైద్య రంగాల్లో వెనుకబడిన జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం దీర్ఘకాల ప్రణాళికలు రూపొందించడంలో పాలకులకు చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. జిల్లా ప్రజల ఆర్థిక రాజకీయ సామాజిక జీవన విధానంలో ఎటువంటి మార్పులు జరగలేదని అన్నారు. జిల్లాలో సహజ వనరులను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించకపోవడం వల్ల, ప్రైవేట్ వ్యక్తుల జోక్యం వల్ల ప్రభుత్వానికి రావాల్సిన రాబడి రాకపోగా, వాటి ప్రయోజనాలు పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చివరి ఆయకట్టు వరకు సాగుకు భూములకు నీళ్ల ఇస్తామని చెప్పిన హామీలను అమలు చేయకుండా అందుబాటులో ఉన్న ప్రాజెక్ట్ లు రిజర్వాయర్ లను కూడా సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అన్ని రంగాలలో రాజకీయ జోక్యం పెర గడంవల్ల జిల్లా స్థాయి అధికారులు బాధ్యతలు తీసు కోవడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల అమలులో సైతం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిర్మాణం పూర్తయినప్పటికీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయకుండా లబ్ధిదారులను ఇబ్బం దులకు గురి చేస్తున్నారని అన్నారు. జిల్లా మహాసభలలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా చర్చించి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సీపీఐ(ఎం) శ్రేణులు మహాసభలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, నాయకులు సవారి, ఈశ్వర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్, ప్రభుత్వ సేవలపై అవగాహన కలిగి ఉండాలి

- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు విద్యతోపాటు పోలీసులు, ప్రభుత్వం అందిస్తున్న సేవలను తెలుసుకోవాలని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ స్టాల్స్ సందర్శనకు వచ్చిన కళాశాల విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ అయ్యారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన షి టీమ్, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల నివారణ యూనిట్, భరోసా, ఆయుధ ప్రదర్శన, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోసల్ టీమ్, ట్రాఫిక్ స్టాల్స్ సందర్శనకు వచ్చిన భోధిని జూనియర్ కళాశాల - శాంతి నగర్, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల - మనోపాడ్ విద్యార్థులతో సందర్శన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ అయి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలని అన్నారు. గతంలో సైబర్ నేరాలు, మహిళల పై ఈవ్ టీజింగ్ జరిగేవి కాదని కాలా నుగుణంగా నేర ప్రవృత్తి మారుతుందని, ప్రజలు కూడా వాటి పై అవహగన పెంచుకొని జాగ్రత్త ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థినిలు ముందుకూ రావాల్సిన అవసరం ఉందని , వారి కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ అందిస్తున్నా షీ టీమ్, భరోసా, సఖి సెంటర్ సేవలను తెలుసుకొని, అత్యవసర సమయాల్లో డయల్ 100, టీం నం 8712670312 కు కాల్ చేసి పోలీస్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు తప్ప నిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయో గపడుతుందని, దాని ఫంక్షన్నింగ్ ఏవిధంగా ఉం టుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని , అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసిన మూడు రోజుల పాటు విద్యార్థులకు అవగహన కల్పించడం జరుగు తుందన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల విని యోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండా లని, మీ కుటుంబాలలో/గ్రామాలలో డ్రగ్స్ కు సంబం ధించిన సమాచారాన్ని, చట్ట వ్యతిరేకంగా జరిగే కార్యకలాపాల సమాచారాన్ని విద్యార్థులు తప్పకుండా పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు. సైబర్ నేరాలు కొత్త కొత్త పోకడలతో జరుగుతున్నాయని ,మీ కుటుంబాలలో ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 హెల్ప్ నెంబర్ కు 24 గంటలలో సమచారం అందించాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావితరాల పౌరులు అని, నిత్యం సమాజంలో జరుగుతున్న పరిణామాల ను తెలుసుకోవాలన్నారు. అందుకు న్యూస్‌పేపర్ చద వడం అలవాటు చేసుకోవాలని,ప్రభుత్వ యంత్రాంగం, అధికారుల వి ధులు ఏమీ, ఎస్పీ, కలెక్టర్, మం త్రులు, ముఖ్య మంత్రి అంటే ఏమిటి, వాళ్ల అధి కారాలు ఏమిటి అనే అంశాలు తెలుసుకోవాలని ఎస్పీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకటేష్ , శాంతి నగర్ బోధిని కళాశాల విద్యార్థులు, మానో పాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు గజేందర్, రవి తేజ, సురేష్ పాల్గొన్నారు.

ఆయకట్టుకు నీరందించేందుకు చర్యలు

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు నీరు అందించే విధంగా నిలిచిపోయిన భూసేకరణ పనులను చేపట్టి వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ , నీటిపారుదల శాఖ అధికారులతో భూసేకరణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం కింద ప్యాకేజీ 99, 100 క్రింద మిగిలిపోయిన 488 ఎకరాలకు సంబంధించిన భూసేకరణ పనులను వెంటనే పునరుద్ధరించి ఆయకట్టుకు నిరందించే విధంగా పనులను చేపట్టాలని ఆదేశించారు. చేపట్టిన పనుల పురోగతిపై నెల రోజుల తర్వాత తిరిగి సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీనారాయణ, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ రహీముద్దీన్, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసీల్దార్ వెంకట్ రావు, ఇరిగేషన్ శాఖ డీఈ లు, ఏఈలు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీ పాఠశాల దొడ్డి మండల కేంద్రంలో ఉన్న పీఎస్ గట్టు గార్ల్స్ పాఠశాలలను ఆకస్మికంగా మంగళవారం ఎంఈఓ నల్లారెడ్డి తనిఖీ చేశారు. పాఠశాలల్లోనూ పరిశీలించి ఎస్సై వన్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులను తనిఖీ చేశారు. అదేవిధంగా పాఠశాలలకు ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రతిరోజు క్రమం తప్పకుండా సమయం పాల పాటించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా గొర్లఖాన్దొడ్డి పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో 10వ తరగతి పరీక్షల్లో మంచి చేస్తాది మంచి రిజల్ట్ తీసుకురావాలని అక్కడున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

చిన్నోనిపల్లి రిజర్వాయర్‌పై ఆరోపణలు చేయడం మానుకోవాలి

- మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రిజర్వాయర్లు, నియోజకవర్గం పైన అవగాహన లేని నాయకులు ఆరోపణ చేయడం ఇకనైనా మానుకోవాలని మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గద్వాల నియోజకవర్గంలో కొత్త కొత్త నాయకులు గద్వాల నియోజకవర్గం పైన గద్వాల లోని గట్టు మండలంలోని చిన్నోనిపల్లి రిజర్వాయర్ పైన ఎలాంటి అవగాహన లేని వ్యక్తులు చిన్నోనిపల్లి రిజర్వాయర్ల పై తప్పుడు ఆరోపణలు చేయడం సరెంది కాదన్నారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ 2005 లో నెట్టెంపాడు ప్రాజెక్టు భాగంగా రిజర్వాయర్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి శాసన సభ్యురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పనులు ప్రారంభం కావడం చిన్నోనిపల్లి రిజర్వాయర్‌పై ఎలాంటి సంబంధం లేని వ్యక్తి ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సరైంది కాదని సూచించారు. రిజర్వాయర్లో మొత్తం ఐదు గ్రామాల కలిపి 2,400 ఎకరాలక పట్టా భూములకు 2006 - 07 లోనే భూ పరిహారం వచ్చిందని, అందులో ఇంకా ప్రభుత్వ అసైన్మెంట్ భూమి దాదాపు130 ఎకరాల భూమి రిజర్వాయర్లో ముంపునకు గురైందని, ఇప్పటివరకు కోర్టు ద్వారా 68 ఎకరాలకు భూ పరిహారం రావడం జరిగిందని పేర్కొన్నారు. 62 ఎకరాలకు పరిహారం రావలసి ఉన్నదని, దానికే 244 ఎకరాలకు అవార్డు సిద్ధమైందని అనవసరమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి ఆరోపణలు చేయకుండా ఉండాలని సూచించారు. ఈ విషయాలపై అక్కడ జరిగిన సంఘటనపై ఎలాంటి అవగాహన లేకుండా 244 ఎకరాలకు అవార్డులు సిద్ధమయ్యాయని తప్పుడు ఆరోటణం చేయడమే కాకుండా ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేయడం సరైన కాదని హెచ్చరించారు. రాజకీయ లబ్ది కోసం అమాయకులైన చిన్నోనిపల్లి రైతులను వాడుకోవడం సరైనది కాదని , చిన్నోనిపల్లి రైతులను గత పది సంవత్సరాలుగా వివిధ రకాల నాయకులు రకరకాల వేషాలతో చిన్నోనిపల్లి రైతులను వాడుకొని వారి రాజకీయ లబ్ధి కోసం వారి జీవితాలను ఆగం పట్టించడం సరికాదన్నారు. ఇకనైనా మీ రాజకీయ లబ్ది కోసం అమాయకులైన రైతులను వాడుకోవడం మానుకోవాలని, ప్రజల మన్నెల పొందాలంటే ప్రజలకు మేలు జరిగే పనులను చేసినప్పుడే నిజమైన రాజకీయ నాయకుడిగా ఎదగడానికి ప్రజలు కూడా అవకాశం కల్పిస్తారన్నారు. అలా కాకుండా తప్పుడు ఆరోపణ చేస్తూ ప్రజలకు తప్పుదారి పట్టిస్తూ లేని లేని మాటలు చెప్పి అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించడం తగదన్నారు. ఎలాంటి సంబంధం లేని మంత్రి, ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తూ వారిని నిందించడం సరైంది కాదన్నారు. అధికారులతో మాట్లాడి చిన్నోనిపల్లి నిర్వాసితులకు ఆర్,ఆర్ సెంటర్‌లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్ అండ్ ఆర్ సెంటర్లో తాగునీరు సౌకర్యం, విద్యుత్ సరఫరా, అందించి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అండగా నిలిచిన నాయకుడు తమ ఎమ్మెల్యే అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ముని చంద్ర గౌడ్, యూ. శ్రీనివాసులు, హనుమంత్ రెడ్డి, వాగుబాయి వీరన్న, దాసరి బజారి, అంతంపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, భూ నిర్వాసిత రైతులు చిన్న భీమన్న, సామేలు, మధుకర్, వీరేషు, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

పాగుంట లక్ష్మీ వెంకటేశ్వరస్వామి.. బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్వరలో జరగబోయే కె.టీదొడ్డి మండల పరిధిలోని పాగుంట, వెంకటాపురం గ్రామంలో పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వా మి బ్రహ్మోత్సవాలు జాతర పోస్టర్లు ను ఆహ్వానం పత్రిక ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ముందుగా ఈవో ఎమ్మెల్యే కి శాలువా కప్పి పూలమాల తో ఘనంగా సత్కరించారు. నవంబర్ 1న తేదీన శుక్రవారం కళ్యాణ మహోత్సవం, 2న శనివారం రథోత్సవం, 3న ఆదివారం స్వామివారి పల్లకీసేవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు , నాయకులు, ఆనంద్ గౌడు సతీష్, నవీన్ రెడ్డి చంద్రశేఖర్, రాముడు, నర్సింహులు, ఈవో పురేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధన్వంతరి డయాగ్నొస్టిక్ సెంటర్ సీజ్ : డీఎంహెచ్ఓ



నవతెలంగాణ - మాగనూర్

మాగనూరు మండల కేంద్రంలో మంగళవారం శ్రీ ధన్వంతరి డయాగ్నొస్టిక్ సెంటర్‌ను డీఎంహెచ్వో సౌభాగ్య లక్ష్మి ఆకస్మికంగా ల్యాబ్‌ను పర్యవేక్షించి ఆ ల్యాబ్ కి ఎలాంటి ప్రభుత్వ నుంచి ఎలాంటి పర్మిషన్ లేకపోవడంతో ల్యాబ్‌ను సీజ్ చేయాలని పీహెచ్ సీ డాక్టర్ నాగజ్యోతి వారికి సూచించారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఆర్ ఐ శ్రీశైలం, హెల్త్ సూపర్వైజర్ వెంకటేష్ గౌడ్, కానిస్టేబుల్ శివ కుమార్ ఆధ్వర్యంలో రాజశేఖర్ చందాపూర్ గ్రామానికి సంబంధించిన ల్యాబ్ ఎలాంటి అనుమతి లేకపోవడం వల్లన సీజ్ చేశారు. డీఎంహెచ్వో వన్ ఇయర్ ముందు నుంచి కూడా హెచ్చరించిన వారు ఇప్పటివరకు ఎలాంటి గవర్నమెంట్ పర్మిషన్ తీసుకోకపోవడంతో డీఎంహెచ్వో ఆదేశాల మేరకు సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగజ్యోతి, ఆర్ఐ శ్రీశైలం, హెల్త్ సూపర్వైజర్ వెంకటేష్ గౌడ్, కానిస్టేబుల్ శివకుమార్ పాల్గొన్నారు.

రూ. 10 నాణేలపై హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్

హైదరాబాద్: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తెలంగాణలోని 33 జిల్లాల్లో విస్తరించిన తన 430 శాఖలు మరియు 542 బీసీల ద్వారా రూ.10 నాణేల స్వీకరణపై రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజుల పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ (పిఎసి) నిర్వహించింది. ?10 నాణేల చట్టపరమైన చెల్లుబాటుకు సంబంధించి ఉన్న అపోహలను తగ్గించడం, రూ.10 నాణేలపై ఎక్కువ నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంపొందించడంలో సహాయపడే ఉద్దేశంతో పబ్లిక్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ రిజర్వ్ బ్యాంకు, హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం సహకారాన్ని అందించింది. ఈ క్యాంపెయిన్‌లో బ్యాంక్ మొత్తం రూ.10.96 లక్షల విలువైన రూ.10 నాణేలను పంపిణీ చేసింది/మార్పిడి చేసింది. ఈ కార్యక్రమాన్ని మొదటిగా తెలంగాణ రాష్ట్రంలో బ్యాంకు నిర్వహించింది. గత ఏడాది రూ.16.90 లక్షల విలువైన రూ.10 నాణేలు పంపిణీ చేయబడ్డాయి/మార్పిడి చేయబడ్డాయి.

దుబాయ్ నుండి టాప్ 10 దీపావళి బహుమతులు

హైదరాబాద్: దుబాయ్ దాని సందడిగా ఉండే మార్కెట్ ల నుండి ఆధునిక మాల్స్ వరకు, దాని గొప్ప సంస్కృతి మరియు శక్తివంతమైన స్ఫూర్తిని ప్రతిబింబించే ప్రత్యేకమైన మరియు అద్భుతమైన బహుమతుల శ్రేణిని అందిస్తుంది. సాంప్రదాయం, విలాసంతో మిళితమైన నగరం, దుబాయ్. దీపావళి కోసం పండుగ బహుమతులను కనుగొనడానికి సరైన గమ్యస్థానం. ఈ ఎంపిక చేసిన బహుమతులతో దుబాయ్‌ని మీ ఇంటికి తీసుకురండి, అవి మీ వేడుకలను మరింత శోభాయమానంగా మారుస్తాయి.

అమెజాన్.ఇన్‌లో ధనత్రయోదశి డీల్స్

బెంగళూరు: ఈ ధనత్రయోదశికి, సరికొత్త టెక్ గాడ్జెట్స్, ఆటోమొబైల్స్, గోల్డ్, పండగ అవసరాలపై ఉత్తమమైన అవసరాలను కోరుకునే కస్టమర్ల కోసం సమగ్రమైన షాపింగ్ గమ్యస్థానాన్ని అమెజాన్. ఇన్ అందిస్తోంది. 100% పిన్ కోడ్స్కు డెలివరీ అందచేయడం ద్వారా, స్టోర్ సాటిలేని ఎంపిక, సౌకర్యం ద్వారా షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది. అమెజాన్. ఇన్ శామ్సంగ్ గాలక్సీ, విడాతో సహా ధంతేరస్ స్టోర్లో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్స్, ఆధునిక టెక్, ఎథ్నిక్ దుస్తులు, గృహోపకరణాలు, శుభప్రదమైన డెకార్, సౌందర్య ఉత్పత్తులు, గోల్డ్ సహా విస్తృతమైన కలక్షన్ ఉంది. కస్టమర్లు యాపిల్, శామ్సంగ్, వన్ ప్లస్, తనిష్క్, టైటాన్, బిబా, హాకిన్స్, గివా, ఓలా, విడా వంటి ప్రముఖ బ్రాండ్స్ నుండి ప్రత్యేకమైన డీల్సును పొందవచ్చు. కల్యాణ్ జ్యువలర్స్ 24 క్యారెట్ గోల్డ్ బార్స్, తనిష్క్ ఈ గిఫ్ట్ కార్డ్, శ్రీరామ్ సాలిడ్ సిల్వర్ విగ్రహం, హాకిన్స్ కిచెన్ గిఫ్ట్ ప్యాక్ వంటి ఆఫర్లు ఉన్నాయి.

పారిశ్రామికవేత్తలకు సమయం ఆదాకు.. గో డాడీ ఐరో సొల్యూషన్ సహాయం

హైదరాబాద్: చిన్న వ్యాపారాల కోసం, ప్రతి సెకను ఆదా చేయడం, ఖర్చు చేసే ప్రతి రూపాయి సద్వినియోగం కావటం ఆ వ్యాపార మనుగడ, అభివృద్ధి చెందడం మధ్య వ్యత్యాసం చూపుతుంది. గోడాడీ ఇటీవల 94శాతం భారతీయ చిన్న వ్యాపార యజమానులు తమ వ్యాపారాలలో ఏఐని జోడించడం ద్వారా సానుకూల ప్రభావం చూడగలుగుతున్నారని కనుగొంది. గోడాడీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ లౌరా మెస్సర్స్మిట్ మాట్లాడుతూ... ఏఐ-శక్తితో కూడిన గోడాడీ ఐరో, నిరంతరం అభివృద్ధి చెందుతుందని, మెరుగు పడుతుందన్నారు. చిన్న వ్యాపారాలు తాజా సాంకేతికతలో ముందంజలో ఉండేలా చూస్తుందన్నారు. చిన్న వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బంది లేని, స్పష్టమైన పరిష్కారాలను అందించడం ద్వారా మనకు తెలిసిన రీతిలో వాడుక పరంగా సౌలభ్యంతో సరికొత్త ఏఐ సాంకేతికతను మిళితం చేసే అత్యాధునిక సాధనాలతో వ్యవస్థాపకులకు సాధికారత కల్పించడం తమ లక్ష్యమన్నారు.

39 దేశాలకు కేర్ ఎడ్జ్ సావరిన్ రేటింగ్స్

ముంబై: భారతదేశంలోని ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలలో ఒకటైనకేర్ రేటింగ్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ కేర్ ఎడ్జ్ 39 దేశాలకు సావరిన్ రేటింగ్స్ ఆఫ్ గ్లోబల్ ఎకానమీస్ యొక్క సావరిన్ రేటింగ్లపై తన నివేదికను ఈరోజు ఆవిష్కరించింది. కేర్ ఎడ్జ్ భారతదేశానికి బిబిబిం దీర్ఘకాలిక విదేశీ కరెన్సీ రేటింగ్ను కేటాయించింది, ఇది భారత ఆర్థిక వ్యవస్థ యొక్క స్థితిస్థాపకమైన పోస్ట్-పాండమిక్ రీబౌండ్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడిపై పెరిగిన దృష్టి ఆధారంగా. ఔట్లుక్ సాధారణ ప్రభుత్వ రుణంలో అంచనా వేయబడిన తగ్గింపుకు కారణమవుతుంది, అయినప్పటికీ క్రమంగా, ఆరోగ్యకరమైన నామమాత్రపు జీడీపి వృద్ధికి సహాయం చేస్తుంది మరియు ఆర్థిక ఏకీకరణపై దృష్టిని కొనసాగించింది. కేర్ ఎడ్జ్ జీడిపికి సాధారణ ప్రభుత్వ రుణాన్ని 2030 నాటికి 78%కి మరియు 2035 నాటికి 73.5%కి తగ్గించాలని అంచనా వేస్తుంది. అయినప్పటికీ, ఇప్పటికీ ఎలివేట్ చేయబడిన సాధారణ ప్రభుత్వ రుణం మరియు బలహీనమైన రుణ స్థోమత కీలకమైన క్రెడిట్ పరిమితులుగా మిగిలి ఉన్నాయని విశ్వసిస్తోంది కేర్ ఎడ్జ్ గ్లోబల్ ప్రకారం, భారతదేశం యొక్క క్రెడిట్ మదింపు దాని పెద్ద మరియు విభిన్న ఆర్థిక నిర్మాణంతో పాటు దాని ఆరోగ్యకరమైన వృద్ధి పనితీరు నుండి లాభాలను పొందుతుంది. కేర్ ఎడ్జ్ రాబోయే కొన్ని సంవత్సరాలలో జీడిపివృద్ధిని 6.5-7% పరిధిలో అంచనా వేస్తోంది. అదనంగా, భారతదేశం అధిక విదేశీ మారక నిల్వలు మరియు తక్కువ స్థాయి బాహ్య రుణాలు దాని మొత్తం క్రెడిట్ ప్రొఫైల్కు మద్దతు ఇచ్చే అనుకూలమైన బాహ్య స్థితికి దోహదం చేస్తాయి. అయినప్పటికీ, ఈ సానుకూలతలు అధిక సాధారణ ప్రభుత్వ రుణం మరియు బలహీనమైన రుణ స్థోమతతో సమతుల్యంగా ఉంటాయి. దేశం తక్కువ తలసరి ఆదాయం మరియు అధిక చమురు దిగుమతి ఆధారపడటం (దీ85%) కలిగి ఉంది, ఇది ప్రపంచ చమురు ధరల షార్ల నుండి ఉత్పన్నమయ్యే దాని దుర్బలత్వాన్ని పెంచుతుంది.

తన డిక్షనరీ పోర్ట్ ఫోలియోకు 13వ భారతీయ భాషను జోడించిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్

హైదరాబాద్: తమిళం, సంస్కృత, తెలుగు, కన్నడ, మలయాళంతో పాటు మరాఠీ, పాళీ, ప్రాకృతం, అస్సామీ, బెంగాలీ, ఒడియా భాషలను కలుపుకుని కేంద్ర మంత్రివర్గం గత వారం భారతదేశపు క్లాసికల్ లాంగ్వేజెస్ జాబితాను 11కి విస్తరించింది. 2005లో క్లాసికల్ హోదాను పొందిన సంస్కృతాన్ని ప్రోత్సహించడానికి విద్యా మంత్రిత్వ శాఖ అనేక చర్యలు తీసుకుంది. ఈ కొత్త ఆక్స్ఫర్డ్ సంస్కృతం-హిందీ-ఇంగ్లీష్ డిక్షనరీలో సంస్కృతం నేర్చుకునే వారి కోసం జాగ్రత్తగా ఎంపిక చేసిన 25,000 పదాలు ఉన్నాయి. పదాల ఔచిత్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రతి సంస్కృత విద్యార్థి ఇప్పటి నుండి పదేళ్లలో సింపుల్ స్టాండర్డ్ సంస్కృతంలో నిష్ణాతులవ ఎతారు. ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సుమంత దత్తా మాట్లాడుతూ... ఆక్స్ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్, భాషా వైవిధ్యం, జ్ఞాన వ్యాప్తికి ప్రపంచ నిబద్ధతను పెంపొందించడం, భాషల పరిరక్షణ, సుసంపన్నత కోసం అంకితం చేయబడిం దన్నారు. ఈ త్రిభాషా నిఘంటువు భాషా అభ్యాసాన్ని, మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించడంలో తమ నిబద్ధతలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. ఎన్ఎస్ఈపీ 2020, ఎన్సీఎఫ్ 2023 మార్గదర్శకాలకు అనుగుణంగా సంస్కృతం నేర్చుకునే ప్రయాణాన్ని ప్రారంభించే విద్యార్థులకు ఇది విలువైన వనరు అన్నారు. ఓయూపీ పబ్లిషింగ్ హిస్టరీ, రిచ్ లెగసీలో ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు ముఖ్యమైన భాగం, మమ్మల్ని ప్రపంచంలోని ప్రముఖ డిక్షనరీ పబ్లిషర్గా మార్చాయన్నారు. 50కి పైగా భాషల్లో ప్రచురించబడిన ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది భాషా అభ్యాసకులకు విశ్వసనీయ వనరుగా ఉన్నాయన్నారు.


రూ 47.65 కోట్ల లాభాన్ని ఆర్జించిన ఒలెక్ట్రా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఈ ఏడాది సెప్టెంబర్ 30తో ముగిసిన రెండో త్రైమాసికానికి రూ 47.65 కోట్ల లాభాన్ని ఆర్జించింది. ఈ మేరకు సోమవారం కంపెనీ తన ఫలితాలను ప్రకటించింది. త్రైమాసికంలో అధిక డెలివరీల ఫలితంగా గణనీయమైన ఆదాయ వృద్ధి నమోదు చేసిందని కంపెనీ తెలిపింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 90 శాతం పెరుగుదలను సూచిస్తుంది. గత ఏడాది 154వాహనాలను డెలివరీ చేయగా, ఈ ఏడాది 315 ఎలక్ట్రిక్ వాహనాలను పంపిణీ చేసిందని పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం రూ. 26.57 కోట్లతో పోలిస్తే 144 శాతం పెరుగుదలతో రూ.64.83 కోట్ల ఆదాయం పెరిగిందని వెల్లడించింది. మొత్తంగా రూ. 47.65 కోట్ల లాభం వచ్చిందని తెలిపింది.

15 రోజుల్లో డ్రోన్ పాలసీ

- ఓర్వకల్లులో హబ్
- సమ్మిట్ ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- అబ్బురపర్చిన విన్యాసాలు



అమరావతి: పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తల నుండి సలహాలు, సూచనలు తీసుకుని 15 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ డ్రోన్ పాలసీని ప్రకటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ, ఎపి డ్రోన్ కార్పోరేషన్ సంయుక్తంగా మంగళగిరిలోని సికె కన్వెన్షన్‌లో మంగళవారం నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో 300 ఎకరాలను డ్రోన్ హబ్ కోసం కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. హబ్ ఏర్పాటు అనంతరం 35 వేల మందికి డ్రోన్ పైలట్లగా శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ హబ్‌లోనే డ్రోన్ల తయారీ రంగాన్ని ప్రారంభిస్తామని, దీనికి సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డ్రోన్ సిటి ఆఫ్ ఇండియాగా అమరావతిని తీర్చిదిద్దడం తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే కాలమంతా డేటాదేనని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్‌తో డేటా ను ఉపయోగించి నిర్దిష్టమైన సమాచారాన్ని పొందవచ్చని చెప్పారు. ఎపి డ్రోన్ కార్పొరేషన్ సిఎం సమక్షంలో క్వాలిటి కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తిరుపతి ఐఐటిలతో ఎంఒయూ కుదుర్చుకుంది. డ్రోన్ ఎకో సిస్టమ్ కొరకు స్ట్రాటజీ ఫ్రేమ్ వర్క్ కాన్సెప్ట్ పేపర్‌ను విడుదల చేసిన అనంతరం డ్రోన్ ఎక్స్‌పోను సిఎం చంద్రబాబు ప్రారంభించారు.

ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఎపి : రామ్మోహన్‌నాయుడు

ప్రపంచ డ్రోన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ మారనుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి బాధితులకు ఆహారం, నీరు పంపిణీ చేయడం సరికొత్త విప్లవమన్నారు. దీనిపై ప్రధాని మోడీ సైతం వివరాలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. దేశంలో పదేళ్ల కిందట 74 ఎయిర్ పోర్ట్‌లుంటే ఇప్పుడు ఆ సంఖ్య 157కు చేరిందన్నారు. పౌర విమానయానం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి వుంలున్‌మంగ్ వుల్నమ్, డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు స్మిత్ షా, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐ అండ్ ఐ శాఖ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, డ్రోన్ కార్పోరేషన్ ఎండి కె.దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన డ్రోన్ షో: ఐదు గిన్నిస్ రికార్డులు

ఈ సదస్సు అనంతరం కృష్ణా నది తీరాన పున్నమి ఘాట్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన డ్రోన్ షో ఆహుతులను ఆకట్టుకుంది. 5,500 డ్రోన్లతో రంగురంగుల కాంతుల్లో అనేక చిత్రాలను ప్రదర్శించారు. డ్రోన్ షో గురించి విస్తృత ప్రచారం నిర్వహించడంతో పెద్ద సంఖ్యలో జనం కృష్ణా తీరానికి తరలివచ్చారు. విజయవాడలోని ఐదు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భారీ డిస్‌ప్లేల ముందు కూడా ప్రజలు బారులు తీరి డ్రోన్‌షోను తిలకించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన లేజర్‌షో, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ బుక్ ప్రతినిధులు అమరావతి డ్రోన్‌షో చరిత్ర సృష్టించినట్లు ప్రకటించారు. అమరావతి డ్రోన్‌షోలో ఐదు గిన్నిస్ రికార్డులు నమోదైనట్లు వారు తెలిపారు. లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ సృష్టికి, లార్జెస్ట్ ఫ్లేస్ ఫార్మేషన్ డ్రోన్లతో అతిపెద్ద జెండా ప్రదర్శన, ఏరియల్ లోగోల్లో ఈ రికార్డులకు సంబంధించిన సర్టిఫికేట్లను వారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేశారు. అంతకుముందు డ్రోన్ షోను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర పౌర విమానయాల శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. అమరావతి డ్రోన్ హ్యాక్‌థాన్‌లో విజేతలుగా ఎంపికైన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రైజ్ మనితోపాటు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మంత్రులు కె.అచ్చెన్నాయుడు, బిసి జనార్ధనరెడ్డి, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయం



ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

- పోలీసు రిక్రూట్‌మెంట్, ఆర్మీ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు
- పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఎస్సీ, ఎస్టీ హబ్ సెల్ ఏర్పాటు :నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని తేజ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో నిరుద్యోగ యువతకు ఉపాధిపై నిర్వహించిన అవగాహనా సదస్సును ఎంపీ డాక్టర్ మల్లు రవితో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కుచకుళ్ల రాజేష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. పార్లమెంట్ పరిధిలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, ఆర్థికంగా ఎలా బలపడాలి, వారి ప్రాంతాలకు ఎలాంటి పరిశ్రమలు కల్పించాలనే వాటిపై అవగాహనా సదస్సు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. దేశంలోనే మొదటిసారిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అవగాహనా సదస్సు నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో నిర్వహించడం ఆనందదాయకమని తెలిపారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు, బలహీన వర్గాల యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో దేశంలోని వివిధ ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులతో స్థానిక ఎన్జీవో సంస్థ అవార్డు సహకారంతో అవగాహనా సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దేశంలోని వివిధ రకాల బ్యాంకులు అందిస్తున్న రుణాలు, సబ్సిడీలతో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించడానికి కావాల్సిన వనరులు, నైపుణ్యాలు, పెట్టుబడి తదితర పలు అంశాలపై వివరించారు. బ్యాంకుల ఛైర్మెన్‌లతో మాట్లాడి స్థానిక యువతకు బ్యాంకులు త్వరితగతిన రుణాలు అందించేలా చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ ద్వారా జిల్లాకు ఒకటి చొప్పున ఏడు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయను న్నామని హామీ ఇచ్చారు. డిగ్రీ పూర్తి చేసిన యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, మెగా రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఒబెదుల్లా కొత్వాల్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లా కలెక్టర్లు, మూడు జిల్లా అదనపు కలెక్టర్లు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు, జాతీయ, రాష్ట్ర, జిల్లాల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలే లక్ష్యం

- ప్రతి పంచాయతీని సమర్థ, పారదర్శక, బాధ్యతాయుత కేంద్రంగా మారుస్తాం
- జీపీలకు 22,164 కంప్యూటర్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం : కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేస్తామనీ, సమర్థవంత, పారదర్శక, బాధ్యతాయుత కేంద్రంగా ప్రతి పంచాయతీని మారుస్తామని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ కార్యదర్శి వివేక్ భరద్వాజ్ అన్నారు. పంచాయతీ సమ్మేళన్ సిరీస్‌లో భాగంగా హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో 'జీవన సౌలభ్యం.. చివరి అంచెవరకూ మెరుగైన సేవలు' అనే అంశంపై తొలి ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్వావలంబనకు, ప్రజలు స్వచ్ఛందంగా పన్ను చెల్లించే దుకు సమర్థవంతమైన సేవలందించడం కీలకమని చెప్పారు. అప్పుడే సొంత ఆదాయ మార్గాల ద్వారా పంచాయతీలు స్వావలంబన సాధించగలుగుతాయన్నారు. సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తోన్న రాష్ట్రాల్లో అనుసరిస్తున్న నమూనా ప్రక్రియలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేసే కృషి జరగాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకూ కంప్యూటర్లు అందుబాటులో లేని వివిధ రాష్ట్రాల్లోని గ్రామ పంచాయతీలకు 22,164 కంప్యూటర్లను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. 3,301 గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చిందని గుర్తుచేశారు. ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో సానుకూల మార్పును తీసుకురావాల్సిన బాధ్యత పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని నొక్కి చెప్పారు. పంచాయతీ ప్రజాప్రతినిధులు, అధికారులను అత్యాధునిక పరికరాలు, సాంకేతికతతో సన్నద్ధం చేయడం ద్వారా క్షేత్రస్థాయి నుంచే పరిపాలనా విప్లవానికి రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి అలోక్ ప్రేమ్ నగర్ మాట్లాడుతూ..ఎస్‌బీసీకి చెందిన సర్వీస్‌ప్లస్, యునిసెఫ్‌కు చెందిన రాపిడ్ ప్రోతో సహా వివిధ డిజిటల్ సదుపాయాల గురించి ప్రస్తావించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగించడం, సహకార అభ్యసనపై దృష్టి సారించడం వల్ల భవిష్యత్ పంచాయతీ సమ్మేళనాల్లో జరిగే ప్రాంతీయ వర్క్‌షాప్‌లకు కొత్త ప్రామాణికతను నిర్దేశించవచ్చునన్నారు. భాషిని ప్లాట్‌ఫామ్ ద్వారా హైదరాబాద్ పంచాయతీ సమ్మేళనాన్ని బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగుతో సహా పదకొండు భాషల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నామని తెలిపారు. దీంతో అన్ని భాషల వారికి అవసరమైన సమాచారాన్ని సమర్థవంతంగా అందించగలుగుతామన్నారు. తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ.. సృజనాత్మక విధానాల పై చర్చించడం, క్షేత్రస్థాయిలో సేవలను పెంపొందించడం కోసం అనుభవాలను పంచు కోవడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మిజోరం, ఒడిశా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని ప్రజలకు సేవలందించడంలో సవాళ్లు, అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

5 శాతం పెరిగిన గృహ విక్రయాలు

- గత మూడు నెలల్లో 8 నగరాల్లో 87,108 యూనిట్ల సేల్ : నైట్ ఫ్రాంక్ ఇండియా

న్యూఢిల్లీ: జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎనిమిది ప్రధాన నగరాల్లో గృహాల వి క్రయాలు 5 శాతం వృద్ధిని నమోదు చేశా యి. రూ.1కోటికి పైగా ఖరీదు చేసే ప్రీమియం హౌసింగ్కు డిమాండ్ కారణంగా హౌసింగ్ విక్రయాలలో పెరుగుదల ఉంది. ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతం మినహా అన్ని మార్కెట్లలో గృహాల విక్రయాలు వృద్ధిని చూశాయి. రియల్ ఎస్టే ట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా గురువారం వెబినార్ ద్వారా 2024 క్యాలెండర్ ఇయర్ మూడో త్రైమాసికానికి తన నివేదిక 'ఇండియా రియల్ ఎస్టే ట్ నివేదికను విడుదల చేసింది. రెసిడెన్షియల్ మా ర్కెట్లో మొమెంటం 2024లో బాగా పెరిగింది. వ ర్చువల్ ప్రెస్ కాన్ఫరెన్సును ఉద్దేశించి నైట్ ఫ్రాంక్ ఇండియా సిఎండి శిశిర్ బైజల్ మాట్లాడుతూ, రూ.1 కోటి కంటే ఎక్కువ ఖరీదు చేసే ప్రీమియం హౌసింగ్లకు డిమాండ్ కారణం గా హౌసింగ్ అమ్మకాల వృద్ధి వ చ్చింది. సవాళ్ల కారణంగా ఈ కే టగిరీలో అమ్మకాలు క్షీణించా యన్నారు. నివేదిక ప్రకారం, ఢి ల్లీ ఎన్సిఆర్ మినహా అన్ని మా ర్కెట్లలో గృహాల విక్రయాలు పెరి గాయి. ఇక్కడ అమ్మకాలు 7 శా తం వార్షికంగా తగ్గాయి. ముం బైలో అత్యధికంగా 24,222 యూనిట్ల అమ్మకాలు నమోదయ్యాయి. పెద్ద మార్కెట్లలో బెంగళూరులో అత్యధికంగా 14,604 యూనిట్లతో 11% వృద్ధిని సాధించింది. పుణెలో గృహాల విక్రయాలు 1% పె రిగి 13,200 యూనిట్లకు చేరుకోగా, హైదరాబాద్ లో డిమాండ్ 9% పెరిగి 9,114 యూనిట్లకు చేరు కుంది. అహ్మదాబాద్లో 11% వృద్ధితో 4,578 యూనిట్లకు చేరుకోగా, కోల్కతాలో 14% వృద్ధితో 4,309 యూనిట్లకు చేరుకుంది.

టీజీఎస్పీ కానిస్టేబుళ్లకు ఒకే చోట డ్యూటీ వేయాలి

- ఆయా కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యుల నిరసన
- కుటుంబాలకు దూరమవుతున్నారని ఆందోళన
- ఖమ్మం ప్రధాన రహదారి గవిచర్ల క్రాస్ వద్ద ఆందోళన
- అడ్డుకున్న స్థానిక పోలీసులు



నవతెలంగాణ-సంగెం

మామునూర్ ఫోర్త్ బెటాలియన్ టీజీఎస్పీలో పని చేసే కానిస్టేబుళ్లకు కనీస సెలవులు ఇవ్వకుండా, కుటుంబాలకు దూరం చేస్తూ వెట్టిచాకిరీ చేయిస్తున్నారంటూ ఆయా కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మంగళవారం వరంగల్ జిల్లా ఖమ్మం ప్రధాన రహదారి రంగశాయిపేట-గవిచర్ల క్రాస్‌రోడ్ వద్ద సుమారు 25 నుంచి 35 మంది రిజర్వుడ్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీజీఎస్పీలో పని చేసే వారికి సివిల్, ఏఆర్ లాగా ఒకే దగ్గర ఐదేండ్లు డ్యూటీ ఉండి కుటుంబాన్ని చూసుకునేలా మార్పు తేవాలని కోరారు. రిజర్వుడు పోలీసుల బాధలను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించారు. పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కొత్త డీజీపీ కానిస్టేబుళ్లను కుటుంబాలకు దూరంచేసే నిర్ణయం తీసుకోవడంపై కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. కాగా, నిరసన విషయం తెలుసుకున్న ఫోర్త్ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్.. నిరసన తెలుపుతున్న ప్రదేశానికి చేరుకుని కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి వారిని కమాండెంట్ ఆఫీస్‌కు తరలించారు. అక్కడ వారితో ఆయన మాట్లాడినట్టు సమాచారం. ఇదిలా ఉండగా కానిస్టేబుళ్ల భార్యలు నిరసన తెలుపుతున్నారన్న విషయాన్ని గ్రహించిన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినా ఫోర్త్ బెటాలియన్ నుంచి నిరసనకారులు ఒక్కొక్కరు ఆటోల్లో గవిచర్ల క్రాస్‌రోడ్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు.

భవిష్యత్ అవసరాల మేరకు ప్రతిపాదనల్లో మార్పులు

- టీవీవీపీ హాస్పిటళ్ల పై అస్కి ప్రతిపాదనలకు మంత్రి దామోదర సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్‌గా బలోపేతం చేయడానికి అడ్మినిస్ట్రేషన్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి) రూపొందించిన ప్రతిపాదనల్లో మార్పులు చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. మంగళవారం మంత్రి టీవీవీపీ హాస్పిటళ్ల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్పుల సమయంలో ఓపీ, ఐపీ, బెడ్ల సంఖ్యను దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం ఆస్పత్రుల్లో క్లినికల్, నాన్ క్లినికల్ స్టాఫ్ పాటర్న్ ఉండాలని తెలిపారు. అదనపు పోస్టుల మంజూరుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సర్వీస్ మ్యాటర్, ఉద్యోగుల పదోన్నతుల్లో న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. వీవీపీని సెకండరీ హెల్త్‌కేర్ డైరెక్టరేట్‌గా మార్చడం కోసం రూపొందించిన ప్రతిపాదనలపై ఆస్కి కన్సల్టంట్స్ మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

చాలాచోట్ల డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ టీచింగ్ హాస్పిటల్స్ కిందకు వెళ్లిపోయాయనీ, కొన్ని పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు వీవీపీ పరిధిలోకి వచ్చాయని అధికారులు మంత్రికి తెలిపారు. వీవీపీ పరిధిలోకి వచ్చిన పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలకు అవసరమైన స్టాఫ్‌తోపాటు, ఏమేం పరికరాలు అవసరమో ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి సూచించారు. జనరల్ మెడిసిన్, సర్జరీ, గైనిక్, పీడియాట్రిక్ వంటి బేసిక్ వైద్య సేవలు అన్నీ వీవీపీ హాస్పిటళ్లలో అందుబాటులో ఉండాల న్నారు. 85 శాతం మంది రోగులకు జిల్లాల్లోనే వైద్యం అందించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యం అని, ఈ లక్ష్యం నెరవేరాలంటే జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు.

త్వరలో వరంగల్ హాస్పిటల్స్ పర్యటించనున్న మంత్రి

హన్మకొండలోని కాకతీయ మెడికల్ కాలేజీ, దానికి అనుబంధంగా ఉన్న ఎంజీఎం, సీకేఎం, జీఎంహెచ్, టీబీ, కంటి దవాఖానాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్షించారు. ఎంజీఎం హాస్పిటల్‌లో రోగుల ఇక్కట్లపై ఆరా తీసిన మంత్రి, అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సేవలు అందించే విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వాలు ఎన్నికోట్లు ఖర్చు చేసినా, అంతిమంగా ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులు, డాక్టర్లదేనన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలనీ, వాటిని పరిష్కరించే బాధ్యత తమదన్నారు. ఏయే సమస్యలు ఉన్నాయో, ఏమేం అవసరాలు ఉన్నాయో రెండ్రోజుల్లో పూర్తి వివరాలతో ప్రతిపాదనలు అందించాలని మంత్రి ఆదేశించారు. కొత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి వచ్చే వరకూ ఇప్పుడున్న హాస్పిటల్స్‌లో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్య సేవలు అందించాలన్నారు. ఇందుకోసం అవసరమైన రిపేర్లు చేయించాలని అధికారులకు సూచించారు. పేషెంట్ల పట్ల సానుభూతితో, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అధికారుల మధ్య సమన్వయ లోపం ఉండకూడదని తెలిపారు. త్వరలో స్వయంగా తానే ఎంజీఎంకు వస్తాననీ, అన్ని వార్డులు పరిశీలిస్తానని మంత్రి తెలిపారు. కేఎంసీ పరిధిలోని 5 హాస్పిటళ్లలో1,525 బెడ్లు అందుబాటులో ఉన్నాయని మంత్రికి అధికారులు వివరించారు. ఇందుకు అనుగుణంగా ఏమేం కావాలో ప్రతిపాదనలు పంపాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్, డీఎంఈ (అకాడమిక్) శివరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.